ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం | 30 నవంబరు, 2024 | పేజీలు : 08

ఇచ్చిన మాట నిలబెట్టుకోవడమే ప్రభుత్వ లక్ష్యం

అద్భుతంగా ప్రదర్శించిన కళా బృందానికి ప్రత్యేక అభినందనలు

జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా : సీతక్క

ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి : రాష్ట్రంలో ప్రజా ఆకాంక్షను నెరవేర్చడం కోసమే ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, రాష్ట్ర ప్రజలకు తామిచ్చిన హామీలను అమలు చేయడానికి ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన విజయోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగినది. అనంతరం డిఎల్ఆర్ గార్డెన్‌లో ప్రజాపాలన విజయోత్సవాల కార్యక్రమాన్ని మంత్రి, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్‌రావులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి విజయోత్సవ కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అప్పుల ఊబిలో కూరుకుపోయినప్పటికి సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను నిరంతం చేస్తూనే ఉన్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అనేకమంది అమరులయ్యారని, తెలంగాణ ఉద్యమాన్ని గ్రామ గ్రామాన లేవనెత్తిన గొప్ప వ్యక్తి గద్దర్ అని కొనియాడారు. రాష్ట్రంలో ప్రజాపాలన ఏర్పడిన అనంతరం మంత్రులు, ఎంఎల్‌ఏలు ప్రజాక్షేత్రమంలో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని, ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి సమ్మయ్య సారలమ్మ సన్నిధి నుండి పాదయాత్ర ప్రారంభించిన సమయంలో జిల్లాకు ఇచ్చిన హామీల నెరవేర్చుతున్నారని అన్నారు.

ప్రజల కోరిక మేరకు మల్లంపల్లి గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేశారని, జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ప్రత్యేక నిధులు కేటాయించడంతో పాటు పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి కోరడంతోనే కేంద్ర ప్రభుత్వం యూనిస్కో గుర్తింపు పొందిన రామప్పకు రూ.73 కోట్ల రూపాయలు కేటాయించిందని, ఆ నిధులతో రామప్పలో ఐ లాండ్ నిర్మాణం ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జ రుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, ఆర్‌డిఓ వెంకటేష్, డిపిఆర్ఓ రఫిక్, ఎస్‌సి కార్పొరేషన్ ఇడి తుల రవి, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

పోటుప్రసాద్ మరణం ప్రజాతంత్ర ఉద్యమాలకు తీరని లోటు

రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ,ఉమ్మడి మెదక్ జిల్లా నాయకులు వీర్ల ప్రకాష్ రావు

ప్రజాపక్షం / సంగారెడ్డి ప్రతినిధి : ఖమ్మం జిల్లా పార్టీ కార్యదర్శిగా పనిచేస్తున్న రాష్ట్ర పార్టీ కార్యవర్గసభ్యులు రాష్ట్ర ఎఐటియుసి నాయకులు క్రామెడ్ పోటు ప్రసాద్ ఆకస్మిక మరణం పార్టీకి తీరని లోటని రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ,ఉమ్మడి మెదక్ జిల్లా నాయకులు వీర్ల ప్రకాష్ రావు అన్నారు. శుక్రవారం ఖమ్మం జిల్లాలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో కామ్రెడ్ పోటు ప్రసాద్ సంతాప సభలో పాల్గొని ఆయన బౌతిక కాయానికి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ,ఉమ్మడి మెదక్ జిల్లా నాయకులు వీర్ల ప్రకాష్ రావుతో పాటు సంగారెడ్డి జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్,సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్‌లు పాల్గొని కామ్రెడ్ పోటు ప్రసాద్ బౌతిక ఖాయానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ 60 సంవత్సరాలు నిండకుండానే మరణించడం దురదృష్టకరమన్నారు. రాష్ట్ర ఎఐఎస్ఎఫ్‌లో పని చేసి విద్యార్థి ఉద్యమంలో తెలంగాణ రాష్ట్ర సాదన ఉద్యమంలో కీలకంగా పని చేశారన్నారు. హైదరాబాద్‌లో జరిగిన విద్యుత్ ఉద్యమ పొరాటంలో పోలీసుల దెబ్బలు, గుర్రాలతో తొక్కించి గాయ పరిచిన ఆ రోజుల్లో ధైర్యంగా పోలీసులను ఎదుర్కొని ఎదిరించారన్నారు. అలాగే భూ సమస్యలపై కామ్రెడ్ నారాయణ ,కామ్రెడ్ రాఘవులు నిరహారదీక్ష చేస్తున్న సమయంలో ఖమ్మంలో భూపోరాటంలో పాల్గొని పోలీసుల లాఠీ దెబ్బలకు గురియ్యారన్నారు. కామ్రెడ్ పువ్వాడ నాగేశ్వరావు, కామ్రెడ్ సిద్ధి వెంకటేశ్వర్లు ,కామ్రెడ్ చౌదరి , కామ్రెడ్ కూనం నేని సాంభశివరావులకు అత్యంత సన్నిహితుడుగా ఉండేవారన్నారు. రాష్ట్ర పార్టీ సమావేశాల్లో కీలకమైన అంశాల పైన చక్కగా విశ్లేషణ చేసి మాట్లాడే మేధావి అని క్రామెడ్ ప్రసాద్‌ను కొనియడారు. పార్టీ ఏ బాధ్యత ఇచ్చినా పట్టుదలతో కర్తవ్య దీక్షతో నిర్వహించి ఉత్తమ కమ్యూనిస్టుగా పేరు తెచ్చుకొన్నారన్నారు. ఖమ్మంలో పార్టీ స్టడీ సర్కిల్ పెట్టి అనేక మందికి పార్టీ పట్ల అవగాహన కల్పించడంలో ముందుండేవారన్నారు. కమ్యూనిస్టు పార్టీ సిద్దాంతాన్ని ఇతరలకు చెప్పి ఒప్పించడంలో ఎంతో నేర్పరి అన్నారు. ఆయన మరణం తీరని లోటు ,ఆయన కుటుంబానికి ప్రగాఢ సాను భూతి తెలియజేస్తున్నారన్నారు.

పాడి గేదెల యూనిట్లు గ్రౌండింగ్ చేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : పాడిగేదెలు యూనిట్లు వచ్చే నెల 10వ వరకు గ్రౌండింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ డిఆర్డీఏ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో నూతన స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు, మహిళలను స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా నమోదు చేయడం, పాడి గేదెలు యూనిట్లు గ్రౌండింగ్, ఇందిరా మహిళా శక్తి కాంటీన్లు నిర్వహణ, స్వయం సహాయక సంఘాలు ద్వారా ధాన్యం కొనుగోలు తదితర అంశాలపై గ్రామీణాభివృద్ధి శాఖ డిపిఎంలు, ఎపిఎంలు, సీసీలతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో దాదాపు 80 వేలకు పైగా మహిళలు స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా ఉన్నారని తెలిపారు. ఇంకనూ ఎవరైనా స్వయం సహాయక సంఘాల్లో సభ్యులు గా నమోదు కాక పోతే అలాంటి వారిని గుర్తించి సభ్యులుగా చేయాలని, 10 మంది ఉంటే నూతన సంఘం ఏర్పాటు చేయాలని సూచించారు. నూటికి నూరు శాతం ప్రతి మహిళా స్వయం సహాయక సంఘాల్లో సభ్యులు కావాలని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో 15 అంశాలలో వ్యాపారులు నిర్వహణకు అవకాశం ఉందని అన్నారు. వచ్చే నెల 5వ తేదీన శిల్పారామంలో జరుగనున్న ఎగ్జిబిషన్ లో మన జిల్లాకు 2 స్టాళ్లు కేటాయించారని స్టాళ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆమరణ దీక్షా ఫలితమే తెలంగాణ రాష్ట్రం

మాజీ మంత్రి హరీష్‌రావు

ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి : కెసిఆర్ త్యాగం..ఆమరణ దీక్ష ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అని.. తెలంగాణ జైత్ర యాత్రో లేదో కెసిఆర్ శవయాత్ర అని పట్టుదలతో కెసిఆర్ ఆమరణ దీక్ష చేపట్టగా.. కేంద్రం దిగి వచ్చి డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైందని అప్పటి హోంమంత్రి చిదంబరంచే ప్రకటన చేయించిందని,. దీంతో కెసిఆర్ ఆమరణ దీక్ష విరమించినట్లు మాజీ మంత్రి హరీష్‌రావు వెల్లడించారు. డిసెంబర్ 9న తెలంగాణ ప్రకటన రోజు అన్ని పండుగలు కలసి ఒక్కరోజు వచ్చినట్లు తెలంగాణ సమాజం పర్వదినంగా జరుపుకుందన్నారు.సిద్దిపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం జిల్లా బిఆర్ఎస్ భవన్‌లో బిఆర్ఎస్ దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ ఉద్యమ నాటి ఫోటో గ్యాలరీని మాజీ హరీష్‌రావు ప్రారంభించి తిలకించారు. బిఆర్ఎస్ పార్టీ పతాకాన్ని జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఆనంతరం నిర్వహించిన సమావేశంలో మాజీ మంత్రి హరీష్‌రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఆంధ్రసమైక్య శక్తులు ఏకమై తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ నిర్ణయాన్ని వెనుక్తి తీసుకునేలా ఆంధ్ర ఎంఎల్‌ఏలు రాజీనామాలు చేశారన్నారు. దీంతో తెలంగాణలో మళ్లీ ఉద్యమం మొదలైందన్నారు. తెలంగాణ కోసం రాజీనామా చేయమంటే రేవంత్‌రెడ్డి వెన్ను చూసి పారిపోయినట్లు తెలిపారు. ప్రస్తుత కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సైతం రాజీనామా చేయమంటే ఢిల్లీకి పారిపోయినట్లు మాజీ మంత్రి హరీష్‌రావు ఎద్దేవా చేశారు. సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్‌ఏ కొత్త ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ తొలి,మలి విడుత ఉద్యమాలతోనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించినట్లు తెలిపారు. ఎంఎల్‌సి యాదవరెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ సాధించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్రనేతలు వంటేరు ప్రతాప్‌రెడ్డి, రాధకిషన్‌శర్మ, కడవేరుగు రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక అధికారులు ప్రతి వారం వసతి గృహాలు తనిఖీలు చేయాలి

జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధి : జిల్లాలోని కస్తూర్బా పాఠశాలలు ,సంక్షేమ వసతి గృహాలు ,సంక్షేమ గురుకుల పాఠశాలు మాడల్ పాఠశాలలోని మండల ప్రత్యేక అధికారులు ఆయా సంక్షేమ శాఖల ఉన్నతాదికారులు ఆర్‌సిఓలు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. శుక్రవారం కలెక్టరేట్లో ఆయా శాఖల అధికారులు గురుకులాల,కేజీబిబిల ప్రత్యేక అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాల ప్రత్యేక అధికారులు ఆయా మండలాల పరిధి సంక్షేమ వసతి గృహాలు సంక్షేమ గురుకుల పాఠశాలలలను కేజిబివీపీలను మోడల్ పాఠశాలలను ప్రతి వారం తనిఖీలు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో ,కళాశాలల్లో, విద్యార్థులతో కలిసి భోజనం చేయాలన్నారు. వసతి గృహాలు సంక్షేమ గురుకుల పాఠశాలల ఆవరణలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు తనిఖీ సమయంలో ఆయా సంస్థల్లోని వంట గదులు స్టోర్ రూమ్లను డైనింగ్ హాల్‌లను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు, చంద్రశేఖర్, మాధురి, జడ్పీసీఈఓ, జానకి రెడ్డి, జిల్లాలోని వివిధ మండలాల ప్రత్యేక అధికారులు బీసీ ,ఎస్సీ, ఎస్టీ సంక్షేమ వసతి గృహాల గురుకుల పాఠశాలల ప్రత్యేక అధికారులు ఆర్సిఓలు పాల్గొన్నారు.

ఎన్నికల హామీల అమలునకు ఉద్యమాలే శరణ్యం

ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ

ప్రజాపక్షం / నర్సంపేట : ఎన్నికల హామీల అమలుకై ఉద్యమాలే శరణ్యమని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ అన్నారు. ఈరోజు ఎంసిపిఐ(యు) పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం కామ్రేడ్ కుక్కల యాకన్న అధ్యక్షతన నర్సంపేట లోని ఓంకార్ భవన్ లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వంగల రాగసుధ మాట్లాడుతూ ప్రజలు తమ దైనందిన జీవితంలో ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పార్టీ కార్యకర్తలు అండగా నిలిచి నిర్మాణాత్మక ప్రజా ఉద్యమాలను చేపట్టాలన్నారు. పార్టీ కార్యకర్తలు ఓట్లు, సీట్లు, అధికారమే లక్ష్యం కాకుండా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అనునిత్యం శ్రమజీవులకు అండగా ఉండి, ఎక్కడికక్కడ ప్రజా పోరాటాలను చేపట్టాలని అందుకోసం పార్టీ సభ్యులను శాఖలను స్థానిక కమిటీలను కదలికలు పెంచాలన్నారు. ఏనాటికైనా ప్రజల సమస్యల శాశ్వత పరిష్కారం కేవలం మార్క్సిజంతోనే సాధ్యమని ఇది చరిత్ర చెప్పిన సత్యమని ఆదిశలో కార్మిక, కర్షక ఐక్యత నెలకొల్పుతూ బూర్జువా భూస్వామ్య పెట్టుబడిదారీ పాలకుల నిజస్వరూపాలను బట్టబయలు చేస్తూ ప్రజల్ని చైతన్యవంతం చేయాల్సిన గురుతరమైన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. రోజురోజుకి పెరిగిపోతున్న కుల, మత, ఆర్థిక సాంస్కృతిక అంతరాలను వాటిని పెంచి పోషిస్తున్న మతోన్మాద పెట్టుబడిదారీ పాలకులను ఎండగడుతూ పార్టీ సభ్యులు శాఖల్లో కమిటీల్లో మరింత చైతన్యాన్ని పెంపొందించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు అయ్యేంతవరకు నిరంతరం ప్రజా ఆందోళనలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బెజ్జంకి రాజేష్, పు ట్టపాక సునీత, బండారి లావణ్య, ఈర్ల అనుష, ప్రమీల, దేవమ్మ, సతీష్,జ్యోతి, పుష్ప, రజిత తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ మంత్రి పరామర్శ

ప్రజాపక్షం/రాయపర్తి : మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమకారుడు పోలినేని శ్యాం సుందర్ రావు ఇటీవల గుండె పోటుతో మరణించగా శుక్రవారం వారి దశ దిన కర్మ లో పాల్గొని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కర్ర సరితరవీందర్ రెడ్డి, చిట్యాల వెంకటేశ్వర్లు, సత్యనారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

ప్రజాపక్షం/రాయపర్తి : మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు దూరిశెట్టి కుమార స్వామి వరమ్మ దంపతుల కూతురు అక్షిత అనిల్ కుమార్ ల వివాహ వేడుకలో శుక్రవారం పాలకుర్తి ఎమ్మెల్యే మామీదాల యశస్విని రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. తొర్రూర్ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదుల కంటి రవీందర్ రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చ రమేష్,యూత్ మండల అధ్యక్షుడు మహిముద్, మండల నాయకులు మచ్చ నిలయ్య, నర్సింహ మూర్తి, గారే భిక్షపతి, యాకూబ్ నాయక్, వీరాస్వామి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సైన్స్‌ఫేర్‌కు బాలాజీ టెక్నో స్కూల్ విద్యార్థి

ప్రజాపక్షం/ నర్సంపేట: ఎంతోమంది మేధావులు తమ జ్ఞానాన్ని ఉపయోగించి అనేక నూతన ఆవిష్కరణలు చేశారని, వారి జ్ఞానాన్ని అందిపుచ్చుకొని విద్యార్థులైన మీరు సరికొత్త ఆవిష్కరణలు చేసి, మానవ సమాజానికి కొత్త వెలుగులు ప్రసాదించాలని బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ పెరుమాండ్ల రాజేంద్ర ప్రసాద్ అన్నారు. మహేశ్వరం శివారులోని శివాని పాఠశాలలో మూడు రోజులపాటు జరిగిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో పాల్గొని రాష్ట్ర స్థాయికి ఎంపికైన డి. హస్రిక (9వ తరగతి) డిజాస్టర్ మేనేజ్ మెంట్ విభాగంలో అండర్ గ్రౌండ్ కేబుల్ ఫాల్ట్ డిటెక్టర్ ను తయారుచేసి తమ ప్రతిభను నిరూపించుకుంది. ఈ ప్రాజెక్టు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల ప్రిన్సిపల్ హర్షం వ్యక్తం చేశారు. 9వ తరగతి చెందిన వి. శ్రీజ మ్యాథ మెటికల్ మాడలింగ్ ఓవర్ లోడ్ కంట్రోలింగ్ ట్రాన్స్పోర్ట్ సిస్టం లో రెండవ స్థానాన్ని సంపాదించగా, టి. సహస్ర (9వ తరగతి)ఫుడ్ హెల్త్ అండ్ హైజీన్ యూజెస్ యూజెస్ ఆఫ్ మిల్లెట్స్ లో కన్సోలేషన్ బహుమతి పొందింది. ఎస్. హరిప్రియ (8వ తరగతి) రిసోర్స్ మేనేజ్మెంట్ లో లోకాస్ట్ సోలార్ పవర్ సిటీ విత్ ఎకో ఫ్రెండ్లీ అనే అంశంపై ప్రాజెక్టు సమర్పించి కన్సోలేషన్ బహుమతిని పొందింది. అనంతరం విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు గౌతం, పూర్ణిమ, ఓదెలు, ప్రీతి, రాజ్ కుమార్, సంపత్, రాజులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద ఎంజిఎం ఆసుపత్రి ఆవరణలో అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి: వరంగల్‌నగరం లో ఎంజీఎం ఆసుపత్రిలో రోగుల సౌకర్యార్థం చేపడుతున్న అభివృద్ధి, మరమ్మతు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఎం జీ ఎం ఆసుపత్రి ఆవరణ లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయి లో పరిశీలించిన కలెక్టర్ సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రి ఆవరణలో కొనసాగుతున్న ఇందిరమ్మ క్యాంటీన్ నిర్మాణ పనులను పరిశీలించి ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యవంతంగా నిర్మాణాలు చేప ట్టాలని సూచించారు. ఆసుపత్రి ఆవరణ లో నూతనంగా నిర్మించిన 6 ఓపి రిజిస్ట్రేషన్ కౌంటర్ లను కలెక్టర్ పరిశీలించారు. ఇటీవల పునరుద్ధరించి సుందరీకరించిన పేషెంట్ వెయిటింగ్ హాలు, వయోవృద్ధుల కోసం నిర్మించిన ఓపి గదితో పాటు రోగుల అవసరార్థం నిర్మించిన టాయ్‌లెట్లను పరిశీలించిన కలెక్టర్ త్వరగా రోగులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. డయాలసిస్ విభాగంలో నీటికొరత వల్ల దయాలసిస్ జరగడం లేదని కలెక్టర్ దృష్టికి రోగులు తీసుకువెళ్లగా స్పందించిన కలెక్టర్ బోర్‌వెల్‌తో పాటు పైప్‌లైన్ వే యిoచడం జరిగిందని ఇందుకు సంబంధించిన నిర్మా ణ పనులు వేగంగా పూర్తి చేసి తక్షణమే దయాలసిస్ ప్రక్రియ మొదలు పెట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలోఇన్‌చార్జ్ సూపరిండెంట్ డా.కిషోర్ కుమార్, ఆర్ ఎం ఓ లు మురళి, శ్రీనివాస్, శశి, డిఎంసీ రేణుక తహసిల్దార్ ఇక్బాల్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గం

సిపిఐ(ఎం) రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు వీరయ్య

CPM
వరంగల్ జిల్లా 20వ మహా సభలు

ప్రజాపక్షం / నర్సంపేట : ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గంమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య అన్నారు. సిపిఎం వరంగల్ జిల్లా 20వ మహాసభల సందర్భంగా శుక్రవారం అమరవీరుల స్థూపం నుండి అంగడి సెంటర్ వరకు ఎర్ర చీరలు, టీషర్ట్ లతో డప్పులు, కోలాటలతో మహిళలు ముందు భాగంగా ఉండి డ్యాన్స్ లు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించడం నిర్వహించారు. అనంతరం బహిరంగ సభ సీపీఎం నర్సంపేట పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ అధ్యక్షతన జరిగింది. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా హాజరైన సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య మాట్లాడుతూ బిజెపి పాలనలో దేశంలో అనేక వైష్యమ్యాలు సృష్టించిందని అన్నారు. దేశ ప్రజల్లో స్వేచ్ఛ, స్వాతంత్రాలు, లౌకిక విధానం, పెదరల్ స్ఫూర్తిని నింపిన భారత రాజ్యాంగాన్ని మార్చి మనవాదాన్ని బలవంతంగా రుద్దాలనే ప్రయత్నం బిజెపి దాని అనుబంధ సంస్థ ఆర్ఎస్ఎస్ చేస్తుందని ఆవేదన వెలిబుచ్చారు. బిన్న సంస్కృతులకు, సాంప్రదాయాలకు, ఆచార వ్యవహారాలతో కలిగిన సువిశాల భారత దేశంలో మతం అనే రంగును పూసి మనుషుల మధ్యన విభజనలు తీసుకురావడానికి ప్రయత్నిస్తుందని అన్నారు. దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి ప్రయత్నిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రైవేటుపరం బిజెపి మోడీ ప్రభుత్వము చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జీ నాగయ్య, పోతినేని సుదర్శన్, రాష్ట్ర నాయకులు రాములు, కాసు మాదవి, జిల్లా కార్యదర్శి చింతామల్ల రంగయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు, భూక్య . సమ్మయ్య, కోరబోయిన కుమార స్వామి, నలిగంటి రత్నమాల, పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయుడిగా పదవీ విరమణ

ప్రజాపక్షం/ నర్సంపేట: నర్సంపేట మండలంలోని గురిజాల గ్రామ ప్రభుత్వ హై స్కూల్ ప్రధానోపాధ్యాయునిగా సుదీర్ఘ కాలం పనిచేసిన గుడిపూడి రాంచందర్ పదవీ విరమణ పొందారు. ఈ పదవి విరమణ మహోత్సవ కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఆలుగుబెల్లి నర్సింరెడ్డిలుపాల్గొని గుడిపూడి అరుణ రాంచందర్ దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా పెద్ది సుదర్శన్‌రెడ్డి గుడి పూరి రామచందర్ గారు సుదీర్ఘకాలం విద్య వ్యవస్థలో సేవలందిస్తూ ఎంతోమంది పేద విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దారు. నేను శాసనసభ్యునిగా ఉన్నప్పుడు గురజాల పాఠశాల అభివృద్ధికి రూ. 1.50కోట్ల మంజూరు చేయడం జరిగింది. పాఠశాల అభివృద్ధికి ప్రధానోపాధ్యాయునిగా విశేష కృషి చేశారన్నారు. భవిష్యత్తులో మంచి ఆరోగ్యంతో మరింత సేవలు అందించాలని కోరుకుంటున్నాను . ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు, మాజీ ఎంపీటీసీ, క్లస్టర్ బాధ్యతలు, గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

16వ రోజు మహా అన్నప్రసాద వితరణలో దాతలు

ప్రజాపక్షం/ నర్సంపేట: శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి సేవ చారిటబుల్ ట్రస్ట్ నర్సంపేట ఆలయంలో మహా అన్నదానం దాతలుగా మల్యాల కిరణ్మయి వినయ్ కుమార్, కదిరిపాక రమ్య శ్రావణ్ కుమార్, మండల మమత గౌరీ శంకర్ రెడ్డి, జిగు మానస రమాకాంత్ రెడ్డి, శింగిరికొండ భవాని నవీన్ కుమార్ దంపతులకు కుమారుడు హేమంత్‌లకు అర్చకులు తివారి ప్రణీత్ ఫ్రాన్స్ పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదానం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారు చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా, ఆలయ అధ్యక్షులు సైఫ సురేష్, కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్, మాదారపు చంద్రశేఖరం, శ్రీరాం ఈశ్వరయ్య, తోట భాస్కర్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

దీక్షాదివస్‌లో నెక్కొండ నేతలు

ప్రజాపక్షం/నెక్కొండః తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మలి దేశ ఉద్యమంలో ఎన్నో విదల ఎన్నో రకాలుగా ఉద్యమంలో కార్యక్రమాలు చేసిన ఆనాటి తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు, అమరణ నిరాదీక్షతో భారతదేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వం ఆలోచనలో పడిపోయాయి, తెలంగాణ రాష్ట్రం సాధించినాక నిరాహార దీక్ష చేసిన రోజును తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ దీక్ష దివాస్ గా జరుపుకుంటుంది. అందులో భాగంగా గురువారం దీక్షా దివాస్ కార్యక్రమం వరంగల్ లో నిర్వహించగా ఆ కార్యక్రమానికి వరంగల్ జిల్లా నెక్కొండ మండలం నుండి పార్టీ మండల అధ్యక్షుడు సంఘని సోమయ్య, పిఎసిఎస్ చైర్మన్ మారం రాము, సీనియర్ న్యాయవాది కొమ్ము రమేష్ యాదవ్, పిసిఎస్ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, ఇదునూరి యాకయ్య, గాదె భద్రయ్య, నేతలు తరలి వెళ్లారు.

జర్నలిస్ట్ సాగర్ అంత్యక్రియలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే నన్నపునేని

ప్రజాపక్షం/ఖిలావరంగల్: వరంగల్ తూర్పు జర్నలిస్ట్ ఆడెపు సాగర్ అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందారు. కాగా సాగర్ అంత్యక్రియలకు తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరైన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా అండగా ఉండి ఆదుకుంటానని కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇచ్చారు.

దళిత మార్కెట్ చైర్మన్ పట్ల వివక్షత

అగ్రహం వ్యక్తం చేసిన దళిత సంఘాలు వివక్షత సహించబోమన్న.. రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్

ప్రజాపక్షం/వర్ధన్నపేట: దళిత మార్కెట్ చైర్మన్ పట్ల కాంగ్రెస్ నాయకులు వివక్షత చూపిస్తున్నారని దళిత సంఘాలు, సోషలిస్ట్ పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ అగ్రహారం వ్యక్తిత్వం చేశారు. శుక్రవారం వర్ధన్నపేట మండలం లో వారు మాట్లాడుతూ దళిత మార్కెట్ చైర్మన్ పట్ల వివక్షత చూపుతున్న కాంగ్రెస్ నాయకుల తీరు బాగాలేదని, మాదిగ జాతికి చెందిన వ్యక్తి కావడం వల్లనే కాంగ్రెస్ పార్టీకి చెందిన అగ్రవర్ణాల నాయకులు వర్ధన్నపేట మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్యకు తెలియకుండా సిఎం ఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేయడం కాంగ్రెస్ పార్టీ ల అగ్రవర్ణాల దురంకారానికి నిదర్శనమన్నారు. ప్రభుత్వానికి సంబంధించిన సంక్షేమ పథకాల ప్రారంభోత్సవానికి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక శవమ్మెల్యే లేక అధికార పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు చేయవలసిన ప్రభుత్వ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎలాంటి ప్రభుత్వ హోదా లేని కాంగ్రెస్ పార్టీకి చెందిన అగ్రవర్ణ నాయకులు పంపిణీ చేయడం అగ్రవర్ణాల ఆధిపత్యానికి ఇదొక నిదర్శమని అన్నారు. వర్ధన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గా దళిత వర్గం చెందిన నరుకుడి వెంకటయ్యకు దళితుడనే వివక్షత చూపుతూ ఎలాంటి సమాచారం ఇవ్వకుండా చెక్కులు పంపిణీ చేసిన అధికారులపై, ఎలాంటి ప్రజాప్రతినిధులు కాకుండా చెక్కులు పంపిణీ చేసిన అధికారులను గుర్తించి తక్షణమే వారిపై వరంగల్ జిల్లా కలెక్టర్ వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిక్ కేసు నమోదు చేయవలసిందిగా డిమాండ్ చేశారు. వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దళితులక రిజర్వేషన్ కావడంతో దళిత సామాజిక వర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరుకుడి వెంకటయ్యను స్థానిక వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు కాంగ్రెస్ పార్టీ నరుకుడు వెంకటయ్య పార్టీకి చేసిన సేవలను గుర్తించి వర్ధన్న మార్కెట్ చైర్మన్ గా నియమించడమే కాకుండా ప్రభుత్వ కార్యక్రమములో చురుగ్గా పాల్గొంటున్న మార్కెట్ చైర్మన్‌ను కించపరిచే విధంగా ప్రోటోకాల్ పాటించకుండా మార్కెట్ కమిటీ చైర్మన్ పట్ల వివక్షత చూపుతూ అవమానపరిచే విధంగా వ్యవహరించిన కాంగ్రెస్ పార్టీ అగ్రవర్ణాల నాయకుల విధానాలను దళిత ప్రజాసంఘాల అన్ని వర్గాల ప్రజలు ముక్తకంఠంతో ఖండించడమే కాకుండా వర్ధన్నపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు దళిత నాయకుల పట్ల దళిత ప్రజా ప్రతినిధుల పట్ల వ్యవహార శైలిపై స్థానిక వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తక్షణమే జోక్యం చేసుకొని వర్ధన్నపేట మార్కెట్ చైర్మన్ నరకుడు వెంకటయ్య కు ప్రభుత్వ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో జరిగిన అవమానానికి బాధ్యులైన కాంగ్రెస్ పార్టీకి చెందిన అగ్రవర్ణాలపై చర్యలు తీసుకోకపోతే వర్ధన్నపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేయడమే కాకుండా రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని హెచ్చరించారు. నియోజకవర్గం లో ఇలాంటి సంఘటనలు పునరువృత్తం కాకుండా చూడవలసిన బాధ్యత వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఉందని ఆయన గుర్తు చేశారు.

రాజేష్ కుమార్‌కు అరుదైన గౌరవం

ప్రజాపక్షం/కమలాపూర్ : కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన ప్రగతి యువజన సంక్షేమ సంఘం సభ్యుడు పెరుమాండ్ల రాజేష్ కుమార్‌ను రాష్ట్ర స్కేటింగ్ బృందానికి మేనేజర్‌గా హైద రాబాద్ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ నియమించింది. డిసెంబర్ 5 నుండి 15 వరకు మైసూర్ లో ఆర్ఎస్ఎఫ్ఐ నిర్వహించే 62వ జాతీయ స్కేటింగ్ పోటీల్లో పాల్గొనే రాష్ట్ర బృందానికి పెరు మాండ్ల రాజేష్ కుమార్ అధ్యక్షతన వహిస్తున్నడని రోలర్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ హైదరాబాద్ వెలువడించింది. రాజేష్ కుమార్ నియామకం పట్ల ప్రగతి యువజన సంక్షేమ సంఘం వ్యవస్థాపకుడు పబ్బు సతీష్, అధ్యక్షులు బాలసాని కుమారస్వామి, ప్రగతి స్వచ్ఛంధ సంస్థ అధ్యక్షుడు పబ్బు అశోక్, కమలాపూర్ మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

వాక్ ఫౌండేషన్ ద్వారా సిసి కెమెరాల ఏర్పాటు

ప్రజాపక్షం/వర్ధన్నపేట: చదువు అనే ఆయుధంతో భవిష్యత్తును మార్చుకోవాలని వాక్ ఫౌండేషన్ డాక్టర్ వన్నాల వెంకటరమణ అన్నారు. శుక్రవారం వాక్ ఫౌండేషన్ ద్వారా ఇల్లంద సర్కారు బడికి సీసీ కెమెరాలను డాక్టర్ వన్నాల వెంకటరమణ ఏర్పాటు చేపించారు. వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామ ప్రభుత్వ పాఠశాలలో వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు కుమారులు డాక్టర్ వన్నాల వెంకటరమణ ఇల్లంద సర్కారు బడి వజ్రోత్సవ వేడుకల కమిటీ అభ్యర్థన మేరకు వాక్ ఫౌండేషన్ ద్వారా పాఠశాలకు సీసీ కెమెరాలను ఏర్పాటుకు సహకారం అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ వన్నాల వెంకటరమణ మాట్లాడుతూ, పాఠశాలకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా పేద విద్యార్థులకు సేవ చేసే అవకాశం కలిగిందని వారన్నారు. ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయులు మంచి శిక్షణ కలిగి అనేక పోటీ పరీక్షలను ఎదుర్కొని ఉపాధ్యాయ వృత్తిని చేపడుతున్నారని వారి ద్వారా జ్ఞానాన్ని పొంది మీ భవిష్యత్తును మార్చుకోవాలని,నేటి బాలలే రేపటి పౌరులని దేశం యొక్క భవిష్యత్తు ఈ భావిభారత పౌరులపైనే ఆధారపడి ఉంటుందని మీరే దేశానికి పునాదులని విద్యార్థులను చైతన్యపరిచారు. పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష సమయంలో అవసరమగు సామాగ్రిని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. పాఠశాలలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.వాక్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న వివిధ సేవా కార్యక్రమాలలో ఒకటైన వృద్ధులు, వికలాంగులు, నిరుపేదలైన వితంతువులకు ఒక్కొక్కరికి 10 కిలోల సన్న బియ్యాన్ని ప్రతినెల అందిస్తూ పేదలకు అండగా నిలుస్తున్నారని ఈ చుట్టుపక్కల గ్రామాలైన ఇల్లంద కట్ర్యాల, నల్లబెల్లి, వర్ధన్నపేట, రాయపర్తి మండలంలోని ఊకల్లు గ్రామాలలో సుమారు 600 ల మంది పేదలకు ప్రతినెల ఒక్కొక్కరికి 10 కిలోల బియ్యాన్ని అందిస్తున్నారని తెలిపారు.అలాగే అనేక ధార్మిక కార్యక్రమాలకు దాతృత్వాన్ని చాటుకుంటారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ, ఉపాధ్యాయ బృందం, సర్కారు బడి వజ్రోత్సవ వేడుకల కమిటీ సభ్యులు కార్యక్రమంలో పాఠశాల వజ్రోత్సవ కమిటీ నుండి ఎద్దు సత్యనారాయణ, రాయపురపు కుమారస్వామి,పెంచికల కుమారస్వామి, పోషాల వెంకన్న, నాంపల్లి యాకయ్య, గుంటి కుమారస్వామి, ఊట్ల పెద్దిరెడ్డి, అనవాస ప్రేమ్ ప్రసాద్, బొల్లం కుమారస్వామి, సంజీవ,జోగుల సంపత్, అనిల్, మహారాజ్, తదితరులు పాల్గొన్నారు.

కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కులో అభివృద్ధి పనులు చేపట్టాలి

అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి :కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కులో అభివృద్ధి పనులు చేపట్టాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అన్నారు. కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కులో చేపట్టాల్సిన పనులను శుక్రవారం పరిశీలించారు.కాకతీయ మేఘా టెక్స్ టైల్ పార్క్ లో కలెక్టర్ క్షేత్ర స్థాయి లో పర్యటించి కొనసాగుతున్న చేపట్టాల్సిన పనులను అధికారులను అడిగి తెలుసుకొని వేగవంతం గా పూర్తి చేయుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కలెక్టర్ ట్లాడుతూ గత జూన్ నెలలో కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కు ను ముఖ్యమంత్రి సందర్శించి సూచించిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి భూ నిర్వాసితులకు పట్టా సర్టిఫికెట్ల జారీ చేయాల్సిన అవసరం ఉందని ఇట్టి నేపథ్యం లో నిర్వాసితుల ప్లాట్లను సందర్శించి వారికి అందజేసే స్థలాలు (ప్లాట్లు) ప్రాంతం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ పాఠశాల భవనాల నిర్మాణాలకు స్థల పరిశీలన చేసిన తరుణం లో కలెక్టర్ పరిశీలించారు. భారీ వర్షాలు కురిసే నేపథ్యంలో బోల్లికుంట (పైనుండి) నుండి వచ్చే వరద (వర్షం) నీరు సంగెం, శాయంపేట శివారు టెక్స్టైల్ పార్క్ మీదుగా నాలా నుండి ఎలుగురు రంగం పేట కు వెళ్ళడం జరుగుతుందని, టెక్స్టైల్ పార్క్ లో వరద నీరు చేరకుండా అట్టి నాలాను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.160 కోట్లు విడుదల చేసిన నేపథ్యంలో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారితో కలిసి కలెక్టర్ పరిశీలించి పనులను వెంటనే ప్రారంభించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.దక్షణ కొరియా కు చెందిన యంగ్వన్‌కంపెనీ నిర్వహిస్తున్న పనులను పరిశీలించి కంపెనీ ప్రతినిధులతో నిర్వహించిన సమావేశం లో కలెక్టర్ పాల్గొనివారికి అవసరమగు వసతులను గురించి అడిగి తెలుసుకున్నారు. లేఅవుట్ కు సంబంధించిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జోనల్ మేనేజర్ ను ఈ సందర్భం గా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ సత్యపాల్ రెడ్డి, జోనల్ మేనేజర్ అజ్మీరాస్వామి, ఇరిగేషన్ డిఈఈ సునీత, తహసీల్దార్ రియాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేటలో కెనరా బ్యాంకు నూతన బ్రాంచ్ ప్రారంభం

ప్రజాపక్షం/వర్ధన్నపేట: వర్ధన్నపేటలో నూతనంగా కెనరా బ్యాంక్ ను శుక్రవారం బ్యాంక్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ కెఎస్ మాధవి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ, కెనరా బ్యాంకు సేవలను వర్ధన్నపేట పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని బస్టాండ్ ఎదురుగా ఏర్పాటు చేసిన కెనరా బ్యాంకు వర్ధన్నపేట ఏర్పాటు చేయడం సంతోషం మని తెలిపారు. వరంగల్ రీజియన్ లో ఈ శాఖతో కలిపి మొత్తం 48బ్రాంచ్‌లు ఉన్నాయని తెలిపారు. కెనరా బ్యాంకు సేవలను పట్టణంతోపాటు వివిధ గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.అన్ని రకాల ఖాతాలతో పాటు,ఋణ సౌకర్యం, డిజిటల్ బ్యాంకింగ్,తదితర సేవలను వినియోగించుకొని బ్యాంకు అభివృద్ధికి తోడ్పడాలని అ న్నారు. ఖాతాదారులకు బ్రాంచ్ లో ఏదైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.ఖాతాదారులు బ్యాంకును ఆదరించి సహాయ సహకారాలు అందించాలని కోరారు. డివిజనల్ మేనేజర్ మైలారప్ప, బ్యాంకు మేనేజర్ సుధీర్ కుమార్,సిబ్బంది నవీన్, సాయిప్రభల్ల,సందీప్,సలీం,తదితరులు పాల్గొన్నారు.

కెనరా బ్యాంకు బ్రాంచి ప్రారంభం

ప్రజాపక్షం/వరంగల్‌టౌన్ : వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట, ఫోర్ట్ రోడ్‌లో కెనరా బ్యాంకు బ్రాంచిని అసిస్టెంట్ జనరల్ మేనేజర్ కేఎస్ మాధవి శుక్రవారం ప్రారంభించారు.ఆమె మాట్లాడుతూ తమ శాఖలలో పొదుపు ఖాతాలను,రుణాలు, డిజిటల్ బ్యాంకింక్ సేవలు తదితర సేవలను ఖాతాదారులు వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివిజనల్ మేనేజర్ మైలారప్ప,శ్రీనివాసులు,బ్రాంచి మేనేజర్ సుధీర్ కుమార్, కృతిబాస్ మహాపాత్ర,సాయిప్రపుల్లా, సందీప్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

వనభోజనాలు ఏర్పాటు

ప్రజాపక్షం/వేలేరు : వేలేరు మండలంలోని మల్లికుదుర్ల గ్రామశివారులోని శ్రీగట్టుమల్లి కార్జున స్వామి దేవాలయంలో ఆలయ అర్చకులు మహేశ్‌శర్మ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన కార్తీ మాసం సందర్భంగా భక్తులు సమకూర్చిన వనభోజనాలు ఏర్పాటు చేయడమే కాకుండా ఏకబిల్వం,మారేడు,త్రిధళం,ఉసిరి చెట్టు ప్రత్యేక పూజలను నిర్వహించారు ఈసందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ గట్టుమల్లికార్జునస్వామి ఆలయ అభివృద్ధి కోసం ఎంఎల్ఎ,ఎంఎల్‌సి ఆధ్వర్యంలో అభివృద్ధి చెందుతోందని గతప్రభుత్వం సర్పంచ్‌లకు లక్షలాది రూపాయల అభివృద్ధి నిధులు చెల్లించడంలో పూర్తిగా విఫలమైందని ప్రస్తుతం రేవంత్‌రెడ్డి సర్పంచ్ యందు దయతలచి తక్షణమే పెండిగ్ బిల్లులు చెల్లించాలని కోరారు ఈకార్యక్రమలంలో మల్లికుదుర్ల గ్రామమాజీసర్పంచ్ గోదల సరితరాజిరెడ్డి దంపతులు,యాంసాని సుధీర్ ఒగ్గుపూజారులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆకస్మిక తనిఖీ

ప్రజాపక్షం / వేలేరు : హనుమకొండ జిల్లా వైద్యఆరోగ్యశాఖఅధికారి అప్పయ్య శుక్రవారం వేలేరు మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని,స్థానిక గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు మొదటగా ప్రాథమిక ఆరోగ్యంకేంద్రాన్ని తనిఖీచేసి సంబందిత రికార్డులను,మెడిసిన్ స్టోర్‌రూమ్‌ను పరిశీలించడమేకాకుండా హాస్పిటల్‌లో పనిచేసే ఎన్‌సిడి ఉద్యోగి రవళి గర్భిణీతో ఉందని తెలుసుకొని ప్రభుత్వ హాస్పిటల్‌లోనే డెలివరీ చేసుకొని ఆదర్శంగా ఉండాలని కోరారు,హాస్పిటల్‌కు వచ్చిన పేషెంట్ల బాగోగులు అడిగి తెలుసుకున్నారు,అనంతరం స్థానిక గురకుల పాఠశాలను పాఠశాల ప్రిన్సిపాల్ అజయ్ ఆధ్వర్యంలో సందర్శించి వంటగదితో పాటు భోజన మెనునూ పరిశీలించిమాట్లాడారు సకాలంలో ఉద్యోగులు విధులను సక్రమంగా నిర్వహిస్తే ఎలాంటి సమస్యలు రావని అన్నారు కార్యక్రమంలో డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి,ఎంపిహెచ్ఇఒ వెంకటేశ్వర్లు,ఎంపిహెచ్ఎస్ కుమారస్వామి,స్టాఫ్‌నర్స్‌ఆఫీసర్ అనిత,రవళి,ఉడిసి మనోజ్,గురకుల పాఠశాల ప్రిన్సిపాల్ రౌతు అజయ్ తదితరుల పల్గొన్నారు.

విద్యార్థుల ప్రాణాలు పోతున్నా పట్టించుకోని ప్రభుత్వం

ఈనెల 30న రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బంద్

పాఠశాలల బంధు పోస్టర్ విడుదల చేసిన విద్యార్థి సంఘాల నాయకులు

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : విద్యార్థుల ప్రాణాలు పోతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు పట్టించుకోవడంలేదని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి ప్రణీత్ గౌడ్, ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం రోజున ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పిడిఎస్ యు విద్యార్థి సంఘల ఆధ్వర్యంలో హనుమకొండ నగరంలోని రాంనగర్ లోనీ ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో వామపక్ష విద్యార్థి సంఘాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రణీత్ గౌడ్, మంద శ్రీకాంత్, పిడిఎస్యు రాష్ట్ర నాయకురాలు కావ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గత నెల రోజుల నుండి ఫుడ్ ఫాయిజన్ తో విద్యార్థుల ప్రాణాలు పోతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకుండా దొడ్డు బియ్యంతో నాశీరకమైన కూరగాయలతో భోజనం పెడుతున్నారన్నారు. గురు కుల, సంక్షేమ హాస్టల్లు, జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత లేని కారణంగా రాష్ట్ర వ్యాపితంగా విద్యార్థులు ఫుడ్ ఫాయిజన్ తో అస్వస్థకు గురవుతున్నారన్నారు. 30న జరిగే రాష్ట్ర వ్యాప్త ప్రభుత్వ పాఠశాలల బంద్ ను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా

వారు విద్యార్థులకు పాఠశాలల యజమాన్యాలకు పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు స్టాలిన్, పిడిఎస్యు ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు వినయ్, అరుణ్, బాల కృష్ణ, వంశీ పవన్, శ్రీపతి వినయ్, పవన్ కళ్యాణ్, జస్వంత్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

వెలిశోజు సాంబయ్య కుటుంబానికి పరామర్శ

ప్రజాపక్షం/హసన్ పర్తి : వరంగల్ నగర పరిధి లోని హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామంలో గురువారం రాత్రి బిఆర్ఎస్ కార్యకర్త వెలిశోజు సాంబయ్య చారిఆకస్మికంగా మరణించడంతో శుక్రవారం కార్పొరేటర్ దివ్యారాణి రాజు నాయక్ అతని నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, అతనికుటుంబ సభ్యులను ఓదార్చారు. పిఎ సిఎస్ వైస్ చైర్మన్ పాడి మల్లారెడ్డి, ఎల్లాపూర్ గ్రామ మాజీ సర్పంచులు పాడి రామకృష్ణారెడ్డి, దేవన బోయిన కుమార స్వామి, బిఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దోమల శ్రీనివాస్, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడుబొౕర .సురేష్, మధ్యల తిరుపతి, చిట్యా ల .కమలాకర్, గోలి .విద్యాసాగర్ రెడ్డి, నల్లాల సందేశ్, గంగిళ్ళ భాస్కర్ రెడ్డి, దేవన బోయిన శం కర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నేదునూరి సునీల్ వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దీక్షాదివస్‌లో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : దీక్ష దివాస్‌లో భాగంగా శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్, ఆధ్వర్యంలో జరిగిన దీక్ష దివాస్ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో 4డివిజన్ కార్పొరేటర్ బొంగు అశోక్ యాదవ్, 53వ కార్పొరేటర్ సోదా కిరణ్, 5వ డివిజన్ అధ్యక్షులు పున్నం చందర్, 7వ డివిజన్ అధ్యక్షులు కొండా శ్రీనివాస్, రాచర్ల జగన్, మధు, శ్రీకాంత్, రమేష్, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

శాంతి భద్రతల విషయంలో అప్రమత్తంగా వుండాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ

ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్: శాంతి భద్రతల విషయంలో పోలీస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా నిరంతరం అప్రమత్తంగా వుండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ పోలీస్ అధికారులకు సూచించారు. నెల వారి నేర సమీక్షలో భాగంగా పోలీస్ కమిషనర్ అధ్వర్యంలో కమిషనరేట్ కార్యాలయములో శుక్రవారం నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపిలు, ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్న సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ వారిగా పెండిరగ్ కేసులు, కేసుల దర్యాప్తు, నిందితుల అరెస్టు,రుజువుల సేకరణ, కోర్టులో కేసుల ప్రస్తుత స్థితిగతులపై పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికా రులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సూదీర్ఘకాలంగా పెండిరగ్‌లో వున్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రధానంగా మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించి కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయడంతో పాటు, నిందితులకు కోర్టులో శిక్షలు పడేవిధంగా తగు సాక్ష్యాధారాలను కోర్టుకు అందజేయాల్సిందిగా. అలాగే మహిళలు, బాలికల మిస్సింగ్ కేసుల్లో అధికారులు వేగం స్పందించాలని,

అక్రమంగా పిడిఎస్ రైస్, ఇసుకను అక్రమంగా రవాణాకు పాల్పడేవారి పట్ల కఠినంగా వ్యవహి ంచాలని. దొంగతనాలు జరగకుండా అధికారులు నిరం తరం అప్రమత్తంగా వుంటూ, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని. ప్రధానం చోరీలకు పాల్పడిన నేరస్థులను గుర్తించడంతో పాటు చోరీ సోత్తును స్వాధీనం చేసుకోవడంలో అధికారులు సమయస్పూర్తి వ్యవహరిస్తూ దర్యాప్తు కొనసాగించాలన్నారు. ఈ సమావేశంలో సెం ట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా, ఈస్ట్‌జోన్ డిసిపి రవీందర్‌తో పాటు, ఏసిపిలు జితేందర్ రెడ్డి, మధుసూధన్ ,దేవేందర్ రెడ్డి, కిషోర్ కుమార్,పార్థసారధి, విజయ్‌కుమార్, తిరుపతి, భీంశర్మ, సైదులుతో పాటు ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.

65శాతం ఫిట్‌మెంట్‌తో పిఆర్‌సిని ప్రకటించాలి

ఎస్‌టియు రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి డాక్టర్ ఆట సదయ్య

ప్రజాపక్షం/హనుమకొండప్రతినిధి : ప్రభుత్వం రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధాయులకు 65 శాతం ఫిట్ మెంట్ నూతన పిఆర్‌సిగా ప్రకటించి అమలుచేయాలని ఎస్‌టియూ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి డాక్టర్ ఆట సదయ్య డిమాండ్ చేశారు. హనుమకొండలోని ఎస్‌టియూ జిల్లా కార్యాలయంలో జరిగిన జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ డిఎల విడుదల, పిఆర్‌సిపై స్పష్టమైన హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం గడిచినందున వెంటనే పెండింగ్లో ఉన్న నాలుగు డిఎలు విడుదల చేసి, నూతన పిఆర్‌సి ని ప్రకటించాలని కోరారు. గత ప్రభుత్వంలోనే ఉపాధ్యాయులకు ఆర్థికంగానష్టం జరిగిందని, ఈ ప్రభుత్వమైనా ఆ లోటును తీర్చాలని ఆశాభావం వ్యక్తం చేసారు.317 జిఒ పై నియమించిన మంత్రివర్గ ఉపసంఘం తన నివేదిక సమర్పించినందున స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులందరికీ స్థానికత కల్పించాలని, స్పౌజ్, మ్యూచువల్ బదిలీలను నిర్వహించాలని కోరారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ఎస్‌టియూ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు కామగోని రాంబాబు మాట్లాడుతూ మధ్యాహ్న

భోజనం విషయంలో ప్రభుత్వం హెచ్‌ఎంలను బాధ్యులను చేయడం తగదని, ఇప్పటికే అనేక రకాల బాధ్యతలతో వారిపై బత్తిడి పెరిగిందని, ముందుగా పాఠశాలల్లో విశాలమైన కిచెన్‌లు నిర్మించి, ప్రతీ పాఠశాలకు గ్యాస్ కనెక్షన్ ఇప్పించాలని, మధ్యాహ్నభోజన సిబ్బందికి నెల నెలా బిల్లులు సక్రమంగా చెల్లించాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వి. రాంబాబు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం వెంటనే సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యుణులు భీమనాధుని రవి, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి రమేష్, రాష్ట్ర కార్యదర్శి సుధాకర్ రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మధఅమాయే, నాగరాజు, జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింహయ్య, జిల్లా చారులు విద్యాసాగర్, తిరుపతి, మహేందర్, శ్రావణ్, వీరబ్రహ్మేంద్ర) చారి, శివ కోటి, శ్రీధర్, బాబు, కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో మహిళల అభివృద్ధికి పెద్దపీట

ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

ప్రజాపక్షం / కాజీపేట : కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. కాజీపేట మున్సిపల్ సర్కిల్ కార్యాలయంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరా మహిళ శక్తి పథకంలో నక్షత్ర మహిళ శక్తి క్యాంటీన్‌ను శుక్రవారం నగర కమీషనర్ అశ్విని తనాజీ వాకాడేతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలెకరుల సమావేశంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం చేస్తున్న అనేక సంక్షేమ పథకాలతో మహిళలు ఆర్థికపురోగ అభివృద్ధి చెందెల పథకాలు అమలు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. పశ్చిమ నియోజక వర్గం కాజీపేట ప్రాంతంను అభివృద్ధిలో ముందువరుసలో నిలుపుతామని ఆయన అన్నారు. కాజీపేట ప్రాంత ప్రజల రవాణ అవసరాలరిత్యా బస్టాండ్ ఏర్పాటులో రైల్వే అధికారులతో ఇప్పటికే నాలుగుసార్లు కలిసి చర్చించినట్లు ఆయన తెలిపారు. త్వరలోనే బస్టాండ్ నిర్మాణం చేస్తామని అన్నారు.

రామప్ప టూరిజం సర్క్యూట్ కోసం రూ. 73.74 కోట్ల నిధులు

బీజేపీ రాష్ట్ర నాయకుడు ఆకుల నాగేశ్వరరావు

ప్రజాపక్షం/వెంకటాపూర్ కేంద్రమంత్రి, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జి. కిషన్ రెడ్డి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విజ్ఞప్తి మేరకు కేంద్ర ప్రభుత్వం సానుకూ లంగా స్పందించి తెలంగాణలోని రామప్ప టూరిజం సర్క్యూట్ కోసం రూ. 73.74 కోట్ల నిధులు మంజూరు చేసిన ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు బీజేపీ రాష్ట్ర నాయకుడు ఆకుల నాగేశ్వరరావు తెలిపారు. ఇప్పటికే రామప్ప ఆలయం యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు సాధించటానికి మోదీ ప్రభుత్వం కృషి చేసిందని, ఈ కొత్త ప్రాజెక్టుతో రాష్ట్రం పర్యాటకంగా మరింత అభివృద్ధి చెంది, స్థానికులకు మరిన్ని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కే అవకాశం ఉందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం హయాంలో తెలంగాణ రాష్ట్రంలోని చారిత్రక, సాంస్కృతిక, వారసత్వ సంపదకు సరైన గౌరవం దక్కుతోందన్నారు.

దీక్షాదివస్ మరచిపోలేని రోజు

మాజీ జెడ్‌పిటిసి చాడ సరిత

ప్రజాపక్షం/వేలేరు : స్వరాష్ట్రసాధనకోసం తెలంగాణ వచ్చుడో కెసిఆర్ చచ్చుడో అనేనినాదంతో 2009లో బిఆర్ఎస్ వ్యవస్థాక అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు తెలంగాణ రాష్ట్ర సాధనకోసం ఎన్నోఏళ్లుగా అలుపెరగని పోరాటం చేసి ఎంతో మంది ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగనిరతిని దృష్టిలో ఉంచుకొని నిరాహారదీక్షను ప్రారంబించి నాటి డిల్లీ కాంగ్రేస్ ప్రభుత్వం మెడలు వంచి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనచరిత్ర కెసిఆర్ కే దక్కుతందని నాటి దీక్షాదివస్ ఎన్నితరాలవరకైనా మరచిపోలేమని వేలేరు మండల మాజీజడ్‌పిటిసి చాడ సరిత అన్నారు.శుక్రవారం హనుమకొండ జిల్లా వేలేరు మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ వేలేరు మండలంచారజ్ ఇట్టబోయిన భూపతి రాజు ఆద్వర్యంలో దీక్షాదివస్ సంధర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు అనంతరం అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసినివాళులు అర్పించారు హను మకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీకి కార్యాలయానికి తరలి వెల్లారు కార్యక్రమంలో మాజీజడ్‌పిటిసి చాడ సరిత,మాజీసర్పంచ్ కాయిత మాధవరెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండలంచార్జ్ ఇట్టబోయిన భూపతిరాజు,మాజీఎంపిటీసీలు బత్తుల జ్యోతి,ఇట్టబోయిన సంధ్య,మాజీకోఆప్షన్ సభ్యుడు జానీ,బిఆర్ఎస్ శ్రేణులు గోవింద సురేష్,మారబోయిన రాజు,ఇట్టబోయిన సంపత్,బట్టు ప్రభాకర్,కోడూరి కరుణాకర్,తదితరులు పాల్గొన్నారు.

జీవిత బీమా రంగంలో ఎఫ్‌డిఐలను వ్యతిరేకించండి

ఏజెంట్ల ధర్నాలో నేదునూరి రాజమౌళి మంజునాథ్

ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : దేశంలో పాలకవర్గాలు నూతన ఆర్థిక పారిశ్రామిక విధానాల పేరుతో ప్రభుత్వ రంగాలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేట్ పెట్టుబడిదారులకు విదేశీ పెట్టుబడిదారులకు నూరు శాతం ఫారెన్ డైరెక్ట్ ఇన్వెస్ట్మెంటును జీవిత బీమాసంస్థలోకి ఆహ్వానించడానికి కుట్ర చేస్తున్నారని, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి , ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంజునాథ్ కేంద్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. శుక్రవారం ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా పిలుపులో భాగంగా వరంగల్ ఎల్ఐసి డివిజన్ ఆఫీసు ముందు ధర్నాకల్లూరిశ్రీనివాస్, కుముటంస్వామి, సాధునరేందర్ అధ్యక్ష వర్గంగా ధర్నా నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి అతిథులుగా హాజరైన నేదునూరి రాజమౌళి,మంజునాధు మా ట్లాడుతూ ప్రభుత్వ రంగంలో జీవిత బీమా సంస్థను కొనసాగించాలని ఏజెంట్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రపంచంలో కార్మిక వర్గం ఇటీవల కాలంలో అనేక దేశాలలో వామపక్ష పోరాట శక్తితో కలిసి పోరాటాలు నిర్వహించి శ్రామికవర్గశ్రేయో రాజ్యాలను ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు.

ఆడబిడ్డలకు అండగా ప్రజా ప్రభుత్వం

ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

ప్రజాపక్షం/పాలకుర్తి: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంవరెడ్డి నాయకత్వంలో ఆడబిడ్డలకు అండగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాలకు చెందిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ది దారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల సంక్షే మానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. నిరుపేదలు ఆసుపత్రిలో ఆపద కాలంలో ఖర్చుపెట్టిన సొమ్మును సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందించి ఆదుకున్నట్లు తెలిపారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి : ఎమ్మెల్యే

గురుకుల పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని వారి పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. సదుపాయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించా లన్నారు. ఈ కార్యక్రమాలలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అద్యక్షుడు కుమారస్వామి, పాఠశాల ప్రిన్సిపల్ స్వరూప, పాలకుర్తి, తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్‌లు లావుడ్య మంజుల భాస్కర్, హనుమాండ్ల తిరుపతి రెడ్డి, తహశిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రాములు పాల్గొన్నారు.

అందరికీ సంక్షేమం అందించడం ప్రజాప్రభుత్వ లక్ష్యం

ప్రజాపక్షం/కొడకండ్ల: రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం ఉన్నా అందరికీ సంక్షేమం అందించడమే ప్రజాప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 33 మంది లబ్దిదారులకు మంజూరైన రూ.10,30,500ల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అందజే శారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్య నారాయణ, కొడకండ్ల మండల అద్యక్షులు ధరావత్ సురేష్ నాయక్, వివిధ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదల అభివృద్దే లక్ష్యం

ప్రజాపక్షం/దేవరుప్పుల: నిరుపేదల అభివృద్దే లక్ష్యంగా ప్రజాప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు. శుక్రవారం పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు సీఎం సహాయనిధి కింద మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. రాబోయే రోజులలో అనేక సంక్షేమ పథకాలు చేపట్టబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, ఏఎంసీ చైర్మన్ మంజుల భాస్కర్, దేవరుప్పుల మండల అధ్యక్షులు నల్ల శ్రీరామ్, ఓడపెల్లి రవి, దామెర అనిల్, యాకస్వామి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

ఎంఎల్ఎ యశస్వినీ రెడ్డి

ప్రజాపక్షం/తొర్రూరు : తెలంగాణ రాష్ట్రంలోని నిరుపేదలను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు మామిడాల యశస్వినీ రెడ్డి అన్నారు. శుక్రవారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఎంఎల్‌ఎ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని వివిద మండలాలకు చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణి చేశారు. ఈసందర్భంగా యశస్వినీరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంగా అనేక అభివృద్ధి పనులను చేస్తున్నామని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కటొక్కటిగా నెరువేర్చుతూ ముందుకు సాగుతున్నామన్నారు. రాష్ట్రంలో ఆధాయం లేకున్న ఎక్కడా కూడా సంక్షేమ పథకాలను ఆపడం లేదని, రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేసి తీరుతామన్నారు. పాలకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా 163 మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన రూ. 56.42 లక్షల విలువ గల చెక్కులను లబ్దిదారులకు పంపిని చేశారు. ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు చేరే విధంగా కాంగ్రెస్ కార్యకర్తలు చొరవ తీసుకోవాలని, ప్రభుత్వానికి ప్రజలకు మద్య వారధిగా కార్యకర్తలు పనిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో తొర్రూరు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ రామచంద్రయ్య, సురేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆమ్యా నాయక్, తొర్రూరు మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంచు సంతోష్, సోమ రాజశేఖర్, నాయకులు రవీందర్ రెడ్డి, ముద్దసాని సురేష్, సీనియర్ నాయకులు నిరంజన్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

వ్యవసాయ కూలీలకు జీవన భృతిని అందించాలి

ప్రజాపక్షం/తొర్రూరు : తెలంగాణ రాష్ట్రంలోని సుమారు 60 లక్షల మంది వ్యవసాయ కూలీలకు జీవన భృతిని అందించాలని అఖిల భారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం మహబాదు జిల్లా కార్యదర్శి ముంజంపల్లి వీరన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా తొర్రూరు ఆర్‌డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన అనంతరం ఆర్‌డిఓకు వినతిపత్రం అందించారు. వీరన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ. 12600 చెల్లిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభు త్వం సంవత్సర కాలంగా కూలీలను మభ్యపెడుతున్నదన్నారు. అందుకు నిరసనగా వ్యవసాయ కార్మిక సంఘం ఈనెల 25 నుండి ఈనెల 30 వరకు ఆందోళన కార్యక్రమాలు, డిసెంబర 2న జిల్లా కలెక్టరేట్ ముందు దర్నాలు నిర్వహిస్తామన్నారు. ఈకార్యక్రమంలో సంఘం నాయకులు సెగ్గెం యాకయ్య, ఊడుగుల రాములు, పాపారావు, మోష, కేశవులు, రవీందర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని అబివృద్ధిలో అగ్రగామిగా చేస్తా

ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ప్రజాపక్షం/జఫర్‌గడ్ : స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్‌ను మండలంలోని కోనాయిచలం గ్రామ రెవెన్యూ పరిధిలోని 21 ఎకరాల స్థలంలో రాష్ట్ర ప్రభుత్వం రూ.200కోట్లతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ కాంప్లెక్స్‌ను నిర్మించనున్నట్లు తెలిపారు. వీలైనంత త్వరగా టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఆర్డీవో డీఎస్ వెంకన్న, తహశిల్దార్ శంకరయ్య, ఎంపీడీవో సుమన్, ఆర్‌ఐ అనిల్, కాంగ్రెస్ అద్యక్షుడు మంచాల ఎల్లయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ బిక్షపతి పాల్గొన్నారు.

వరంగల్‌లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దీక్షా దివస్

ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి: వరంగల్ జిల్లాలో ఏర్పాటు చేసిన ఆనాటి సభ 25 లక్షల మందితో ప్రపంచ చరిత్రలో నిలిచిపోవడమే కాకుండా గిన్నిస్ బుక్ రికార్డు కూడా సాధించిందని, ఆనాటి సభకు అధ్యక్షత వహించడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా కేసిఆర్ దీక్షాదివాస్ కార్యక్రమము హన్మకొండ లోని నాని గార్డెన్స్ లో జరగగా దీక్షా దివస్ ఇంఛార్జ్ ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అధ్యక్షత వహిం చగా ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ శాసనసభ్యులు నన్నపనేని నరేందర్, చల్లా ధర్మారెడ్డిలతో కలిసి పెద్ది సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు బిఆర్ఎస్ పార్టీ ఆనాటి టీఆర్ఎస్ పార్టీకి దశాబ్ద కాలం పాటు జిల్లా అధ్యక్షుడిగా ఉద్యమ రథసారధిగా పనిచేసి, కేసీఆర్ దీక్ష దివాస్ వేదికగా ఆనాటి ఉద్యమ జ్ఞాపకాలను గుర్తు చేశారు.

కమ్యూనిస్టు ఐక్య పోరాటాలే ప్రజా సమస్యల పరిష్కారం

ప్రజాపక్షం/పాలకుర్తి: కమ్యూనిస్టు పోరాటాలే ప్రజా సమస్యలు పరిష్కారం చేస్తాయని ఎంసీపీఐ యూ రాష్ట్ర కార్యదర్శి గాధగోని రవి అన్నారు. శుక్రవారం పార్టీ రాష్ట్ర కమిటి సమావేశం మండల కేంద్రంలోని శుభం రెస్టారెంట్‌లో గడ్డం నాగార్జున అధ్యక్షతనన జరుగగా ఆయన హాజరై మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపి తెచ్చిన రైతు వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకోవడం ప్రజల ముందున్న చరిత్ర అన్నారు. రాష్ట్ర కమిటిలో ప్రజా పోరాటాలకు తగిన కార్యచరణ రూపొందించి అమలుకు పోరాటాలు చేస్తామన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు కుమారస్వామి, సుధాకర్, సుకన్య, రమేష్, హంసారెడ్డి, మంద రవి, నజీర్, రాగసుధ, జబ్బర్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత

ప్రజాప్రక్షం/జనగామటౌన్: అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా జిల్లా స్థాయిలో నిర్వహించిన క్రీడలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేయడం జరిగింది. దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రీడోత్సవాలలో గెలుపొందిన విజేతలు తోట సురేందర్, జ్యోతి, శ్రీనివాస్‌లకు డైరక్టర్ శైలజ ఆధ్వర్యంలో శుక్రవారం నగదు బహుమతి, షీల్డ్, సర్టిఫికెట్స్‌తో సత్కరించారు. అనంతరం జిల్లా సంక్షేమాధికారి డి ఫ్లోరెన్స్ జిల్లా నుంచి నాలుగు బహుమతులు తీసుకురావడంతో దివ్యాంగులకు అభినందనలు తెలిపారు.

గుట్టచుట్టూ పనులు చేపట్టాలి

ప్రజాపక్షం/జఫర్‌గడ్: మండల కేంద్రంలోని లక్ష్మి నరసింహా స్వామి గుట్టచుట్టూ ఉపాధిహామీ పథకం ద్వారా పనులు చేపట్టాలని జఫర్గడ్ గ్రామ పంచాయితీలో గ్రామసభలో గ్రామస్థులు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో స్పెషల్ ఆఫీసర్, గ్రామ సెక్రటరీ అద్యక్షతన గ్రామ సభను నిర్వహించగా స్టేషన్‌ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు మంచాల ఎల్లయ్య హాజరై మాట్లాడుతూ గ్రామంలో ఉన్న రోడ్డు డెవలప్‌మెంట్, గిరి ప్రదక్షిణ, వివిధ అభివృద్ధి పనులపై స్పెషల్ ఆఫీసర్ గ్రామ సెక్రటరీకి అభివృద్ధి పనులపై తీర్మాణం చేయాలన్నారు. రోడ్డు మరమ్మత్తులను చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్, గ్రామ కార్యదర్శి రాజేశ్వర్, నాయకులు పాల్గొన్నారు.

దీక్షాదివస్‌లో బిఆర్ఎస్ శ్రేణులు

ప్రజాపక్షం/దేవరుప్పుల: దీక్ష దివస్‌కు బీఆర్ఎస్ శ్రేణులు భారీ బైక్‌ర్యాలీతో బయల్దేరడం జరిగింది. శుక్రవారం మండల కేంద్రం నుండి దీక్ష దివస్ కార్యక్రమానికి బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్‌రాంరెడ్డి ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో బైక్ ర్యాలీతో జిల్లా కేంద్రానికి తరలివెళ్లడం జరిగింది.

ఎన్ని ఇబ్బందులు ఎదురైనా హామీలు అమలు చేస్తాం

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

ప్రజాపక్షం/రేగొండ : పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా ప్రజాపాలన విజయోత్సవ సంబరాలు జరిగాయి. మండల కేంద్రంలోని ఇందిరమ్మ విగ్రహం సమీపంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్ప కాల నరసయ్య ఆధ్వర్యంలో జరిగిన ప్రజా పాలన విజయోత్సవ సభలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించాలని ఉద్దేశంతో పని చేస్తున్నట్లు తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తు అందిస్తున్నామని అన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు గుర్తించి మొదటి ప్రాధాన్యతగా ఇల్లు ఇస్తామని తెలిపారు. తాము ప్రజా సేవకులమని, నియోజకవర్గ ప్రజల కష్టాలు తీర్చేందుకు 18 గంటల పాటు పనిచేస్తున్నట్లు తెలిపారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైన ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తామని అన్నారు. బిఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని ఎద్దేవ చేశారు. దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. అనంతరం జగ్గయ్యపేట, సుల్తాన్ పూర్ గ్రామాలలో ఇటీవల నిర్మించిన సైడ్ డ్రైనేజీలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. రావులపల్లి గ్రామంలో రామాలయం ప్రహరీ గోడను ప్రారంభించారు. దమ్మన్నపేట గ్రామంలో కల్వర్టు పనులకు శంకుస్థాపన చేశారు. జూబ్లీ నగర్, తిరుమలగిరి, దమ్మన్నపేట, రాయపల్లి, కనిపర్తి, నాగూర్లపల్లి గ్రామాలలో ధాన్యం పొనుగోలు కేంద్రాల ను ఎమ్మెల్యే ప్రారంభించారు. రేపాక, బాలయ్యపల్లి గ్రామాలలో నూతన జిపి భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల లో రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలనే వికరించాలని రైతులకు సూచించారు. తేమ శాతం లేకుండా రైతులు చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాశ్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆర్ ఎన్ ఆర్, ఎన్ఎస్ఆర్ సమస్యల చైర్మన్ నాయినేని సంపత్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ గూటోజు కిష్టయ్య, పిఎసిఎస్ చైర్మన్ నడిపల్లి విజ్జన్ రావు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పాండవుల గుట్టలను సందర్శించిన డిఎఫ్ఓ

ప్రజాపక్షం/రేగొండ : మండలంలోని పర్యాటక కేంద్రమైన పాండవుల గుట్టను, బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర ప్రాంగణాన్ని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి సందర్శించారు. పాండవుల గుట్ట అభివృద్ధికి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించింది. బుగులోని జాతర అభివృద్ధి కోసం నిధులు మంజూరయ్యాయి. కాగా అటవీ శాఖ అధికారులు అనుమతి కోసం ఇవ్వాల్సిందిగా కోరడంతో అధికారులు శుక్రవారం పాండవుల గుట్టలు, బుగులోని జాతర జరిగే గుట్టలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు నరేష్, గౌతమి, శ్రీనివాస్ రెడ్డి, బుగులోని జాతర చైర్మన్ రొంటాల వెంకటస్వామి, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు నిమ్మల విజేందర్, నాయకులు కట్ల చిన్ని, కడారి జనార్ధన్, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోటగుళ్ళలో గోపూజ

ప్రజాపక్షం/గణపురం : గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో కార్తీక మాస ఉత్సవాల్లో భాగంగా చివరి శుక్రవారం సందర్భంగా కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలోని గోశాల గోమాతలకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం కార్తీకమాసం చివరి శుక్రవారం గోపూజ నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగా గోమాతలను పట్టు వస్తులు పూలమాలతో అలంకరించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు హారతి నిర్వహించారు. కార్తీక మాసం చివరి శుక్రవారం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు భక్తులకు తీర్థ ప్రసాదాలను ఆశీర్వచనాలను అందజేశారు.

నేడు ప్రభుత్వ పాఠశాలలు బంద్

ప్రజాపక్షం/నిజాంపేట్ : విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు నవీన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన నిజాంపేట్ మండల కేంద్రంలో మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో మరియు కేజీబీవీ రెసిడెన్షియల్ , గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్లో నాణ్యమైన భోజనం అందడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రోజురోజుకు ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ పాయిసన్ కేసులు వెలుగు చూస్తున్న, ప్రభుత్వం కనీసం స్పందించడం లేదని, వంకిడి ఆశ్రమ పాఠశాల విద్యార్థిని చనిపోయిన ప్రభుత్వం మాత్రం సరైన చర్యలు తీసుకోవడం లేదని, తక్షణమే రాష్ట్రంలో విద్య వ్యవస్థపై ముఖ్యమంత్రి రివ్యూ చేసి ఈ తరహా ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నారాయణపేట మణుగూరు జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనపై సామగ్రా విచారణ జరిపించాలని ఘటనకు కారకులైన వారిని శిక్షించాలని కోరారు. రాష్ట్రంలో నాసిరకం బియ్యం నిత్యవసర సరుకులు అందించకుండా అధికారులు తనిఖీలు చేపట్టాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని రేపు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు బంద్ పిలుపు ఇవ్వడం జరిగిందని ఆయన తెలియజే శారు. కావున ప్రభుత్వ పాఠశాల హెడ్మాస్టర్లు బంద్‌కు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల సభ్యులు ప్రవీణ్, రాజు వేణు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాడి న్యాయం చేస్తా

ఎమ్మెల్సీ అభ్యర్థి మధురం గంగాధర్

ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి : ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలపై అవగాహన ఉందని ప్రజా సమస్యలపై పోరాడి న్యాయం చేస్తానని,పట్టభద్రుల ఎన్నికల్లో అవకాశం ఇచ్చి గెలిపించాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి మధురం గంగాధర్ స్పష్టం చేశారు. వారం మెదక్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో మెదక్,కరీంనగర్,ఆదిలాబాద్ నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి మధురం గంగాధర్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో అంచలంచెలుగా ఎదుగుతూ 26 సంవత్సరాలు పోలీస్ డిపార్ట్మెంట్‌లో సబ్ ఇన్స్పెక్టర్‌గా పని చేశానని తెలిపారు. ఉద్యోగ సమయంలో 200 పథకాలు సాధించాలని తెలిపారు. చిన్నప్పటినుంచి ప్రజల సమస్యలు, లోటు పట్ల గురించి తెలుసుకున్నానని పేర్కొన్నారు. అందులో భాగంగానే ప్రజాక్షేత్రంలో మార్పు దిశగా పయనించేందుకు రాజకీయ వేదికను ఎంచుకోవడం జరిగిందన్నారు.అన్ని రంగాల్లో అవగాహన ఉన్న వ్యక్తిగా తనను ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్నోవాలని పట్టభద్రులను కోరారు. ఈ సమావేశంలో కుమారస్వామి, మురళి తదితరులు పాల్గొన్నారు.

కెసిఆర్ దీక్షతోనే తెలంగాణ రాష్ట్రం : పద్మా దేవేందర్

ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి : ఉద్యమకారుడు కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్షతోనే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని,కెసిఆర్ కృషి సబండ వర్గాల సహకారం మరువనిదని మెదక్ మాజీ ఎమ్మెల్యే,పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి స్పష్టం చేశారు. గత పది సంవత్సరాల కాలంలో కెసిఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షం ఉందని, ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో పాలన గాడి తప్పిందని,రేవంత్ రెడ్డి కెసిఆర్ జోలికొస్తే ఊరుకోమని పద్మా దేవేందర్ రెడ్డి హెచ్చరించారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆదేశాల మేరకు నవంబర్ 29 శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ చౌరస్తాలో దీక్షా దివస్ కార్యక్రమాన్ని మెదక్ మాజీ ఎమ్మెల్యే,పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, జిల్లాలోని 21 మండలాల పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రానికి నాంది పలికిన రోజును మననం చేసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లిఖార్జున్ గౌడ్, పట్టణ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు తిరుపతి రెడి తదితరులు పాల్గొన్నారు.

సాహిత్య అకాడమీకి పల్లె వేణు స్వామి

ప్రజాపక్షం/చిట్యాల : న్యూఢిల్లో బహుజన సాహిత్య అకాడమీ నిర్వహించే అవార్డుల ఫంక్షన్ కు పల్లె వేణు స్వామి ఎంపికైనట్లు సాహిత్య అకాడమీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు తాటి కంటి ఐలయ్య శుక్రవారం తెలిపారు. ఐలయ్య మాట్లాడుతూ, డిసెంబర్ 15 దేశ రాజధాని న్యూఢిల్లీ కారల్ బాగ్ లో బహుజన సాహిత్య అకాడమీ నిర్వహించే అవార్డుల ఫంక్షన్ కు,పల్లె వేణిస్వామి ముదిరాజ్ హాజరవుతున్నారని తాటి కంటి ఐలయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన సహిత అకాడమీ జాతీయ చైర్మన్ నల్ల రాధాకృష్ణ, త్రిపుర రాష్ట్ర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి, కార్మిక శాఖ మంత్రి రాజ్కుమార్, ఆనంద్ కారల్ బాగ్ ఎమ్మెల్యే విశ్వేశ్వరవి, హాజరు కాబోతున్నట్లు తెలిపారు.

వెల్దుర్తిలో ఘనంగా రైతు పండుగ

ప్రజాపక్షం/వెల్దుర్తి : మండల కేంద్రమైన వెల్దుర్తిలో రైతు పండుగ సందర్భంగా వెల్దుర్తి పిఎసిఎస్ ముందు సిఇఒ సిద్దయ్య ఆధ్వర్యంలో రైతులకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న రైతు సంక్షేమ పథకాలను వివరించారు. ధాన్యము కొనుగోలు ముమ్మరంగా చేస్తున్నామని చాలా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు పూర్తి అయిందని చెప్పారు. కొనుగోలు చేసిన ధాన్యంకు సంబంధించి వెంట వెంటనే బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేసిందని రుణమాఫీ కానీ రైతులకు కూడా త్వరలోనే మాఫీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వము ఏర్పాటు చేస్తుందని సిద్దయ్య తెలిపారు.

సామాజిక సేవలో ఉన్న సంతృప్తి మరెందులోనూ ఉండదు

ప్రజాపక్షం/గజ్వేల్ : సామాజిక సేవలో ఉన్న సంతృప్తి మరెందులోనూ ఉండదని, అలాగే సామాజిక సేవ చేయడమే కాకుండా ఇతరులతో సేవ చేయించడం గొప్ప విషయమని దేవాదాయశాఖ సహాయ కమిషనర్, నాచగిరి శ్రీ లక్ష్మీనృసింహ క్షేత్ర కార్యనిర్వహణాధికారి శ్రీమతి అన్నపూర్ణ పేర్కొన్నారు. శుక్రవారం శ్రేయోభిలాషి ట్రస్టు ఆధ్వర్యంలో లక్ష్మక్కపల్లి విపిజే గార్డెన్స్‌లో నిర్వహించిన కార్తీకమాస వన భోజన మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై ఆమె మాట్లాడారు. సామాజిక, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా శ్రేయోభిలాషి ట్రస్టు చేపడుతున్న కార్యక్రమాలను ఆమె కొనియాడారు. తాము సేవ చేయడంతో పాటు ఇతరులకు అవకాశం కల్పించడం మంచి పరిణామమని, ఇంటర్నేషనల్ పోయెట్ మంతెన దామోదరా చారి స్పష్టం చేశారు. ఉసిరి చెట్టుకు పూజలు చేసి దీపాలు వెలిగించగా, శ్రేయోభిలాషి సేవ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు విష్ణు జగతి, సభ్యులు గంప ఆంజనేయులు, మొగిలి రాజశేఖర్ రెడ్డి, దోసపాటి గోపాల్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

నాచగిరి క్షేత్రంలో స్వాతి నక్షత్ర వేడుకలు

ప్రజాపక్షం/గజ్వేల్ : తెలంగాణ జిల్లాల్లో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం గా వెలుగొందుతున్న నాచగిరి శ్రీ లక్ష్మీ నృసింహ క్షేత్రంలో కార్తీక మాస పర్వదిన సందర్భంగా శుక్రవారం దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ శ్రీమతి అన్నపూర్ణ నేతృత్వంలో ఆలయ వేద పండితులు స్వాతి నక్షత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ లక్ష్మి నృసింహ స్వామి వారి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్ర నారసింహ హోమము నిర్వహించగా, విశేష సంఖ్యలో హాజరైన భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే 40 జంటలు సత్య దేవుడి వ్రతాలు నిర్వహించగా, దేవస్థాన గోశాల వద్ద గోవు స్వరూపంలో మహిళా భక్తులు దీపాలు వెలిగించి తమ భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. అనంతరం భక్తులకు ఆలయ సిబ్బంది తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

రైతులను దోచుకుంటున్న దళారులు

గ్రామాల్లో విచ్చలవిడిగా అక్రమ కాంటాలు

ప్రజాపక్షం/టేకుమట్ల : మండలంలో అక్రమంగా కాంటాలు ఏర్పటు చేసి పత్తి రైతులను దోచుకుంటున్నారని ఎంఆర్‌పిఎస్ టిఎస్ జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయాన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా దళారు లు రైతుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని గ్రామాల్లో చిల్లర కాంటాలు ఏర్పటు చేసి సిసిఐ నిర్ణయించిన మద్దతు ధరకంటే తేమ పేరుతో ఒక క్వింటల్‌కు రెండు నుండి మూడు కిలోల సోమ్ముచేసుకుంటున్నారు.గ్రామాల్లో చిల్లర కాంటాలు నిర్వహించ కూడదని ప్రభుత్వ నిభందనలు ఉన్నా యాథేచ్ఛగా ఈ దంద కొనసాగుతుంది. ఇంత తతంగం జరుగుతున్న మార్కెట్ అధికారులు ప ట్టించుకున్న పాపాన పోలేదాన్నారు.ఇకనైనా అధికారులు స్పందించి గ్రామాల్లో అక్రమంగా కాంటాలు నిర్వహిస్తున్న దళారుల పైన తగిన చర్యలు తీసుకోవాలని ఆయాన కోరారు.

బిజెపి నాయకులు ముందస్తు అరెస్టు

ప్రజాపక్షం/టేకుమట్ల : బిజెపి నాయకులను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తీసుకవెళ్ళారని బిజెపి మండల ప్రధానకార్యదర్శి గుర్రపు నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక జిల్లాల్లో ఎస్‌టి గురుకులాల్లో నిత్యం విద్యార్థుల ప్రాణలు పోతున్న పట్టించుకోని తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరికి నిరసనగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తెలుగు సంక్షేమ భవన్ ముట్టడికి పిలుపు నివ్వగా మండలం నుంచి బిజెపి నాయకులను ముందస్తు అరెస్టు చేయాడం సరైనది కాదు అన్నారు. అరెస్టు ఐన వాళ్లల్లో బిజెవైఎం మండల నాయకులు నూనేటి అరుణ్ కుమార్,రామకృష్ణపూర్ (వి) గ్రామ బూత్ అధ్యక్షుడు సాయి కారణ్ తదితరులు ఉన్నారు.

ప్రజాపాలనపై కళా జాత

ప్రజాపక్షం/కాటారం : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మరిత చేరువ చేయడానికి క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారంలో భాగంగా శుక్రవారం మండలంలో సాంస్కృతిక కళాకారులచే కళాజాత ప్రదర్శనలు నిర్వహించారు.ఇందులో భాగంగా మండలకేంద్రంతో పాటు మండలంలోని కొత్తపల్లి,చింతకాని గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలను కళాజాత ద్వారా ప్రజలకు వివరించారు. పౌర సంబందాల శాఖ ఆధ్వర్యంలో ఆరు గ్యారెంటీలప్రైత్యేక కార్యక్రమాలతో ప్రజలకు చేరువ చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కళాకారులుఓనపాకల కుమార్,కమ్మల ప్రవీణ్ కుమార్,ఆత్మకూరి మహెందర్,చీకట్ల శంకర్,చిలుముల మధుబాబు,సెగ్గెంశిరీష,జాడి సుమలత,పులి రాధిక,కాస స్వాతి,గడ్డం నాగమణి,తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ ఫెసిలిటీ మెంటేనెన్స్ నిధులు మంజూరు చేయాలి

పిఆర్‌టియు టిఎస్ జిల్లా శాఖ డిమాండ్

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో పరిశుభ్రత నిర్వహణ కోసం ప్రభుత్వం విడుదల చేసిన నిధులను వెంటనే అమ్మ ఆదర్శ కమిటీ ఖాతాలలో జమ చేయాలని పిఆర్టియు టిఎస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రే గూరి సుభాకర్ రెడ్డి, కుసునపు కిరణ్ కుమార్ కోరారు. పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డిఇఒకు వినతి పత్రం అందజేశారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయు, పాఠశాలల సమస్యల గురించి జిల్లా విద్యాశాఖ అధికారితో చర్చిస్తూ గత సంవత్సరం కొన్ని పాఠశాలలో నియమించిన విద్యా వాలంటీర్లకు జీతాలు చెల్లించడంలో జాప్యం జరుగుతుందని, అలాగే పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించిన సమయంలో అల్పాహారం అందించిన ప్రధానోపాధ్యాయులకు వెంటనే నిధులు మంజూరు చేయాలని, ఈ విషయంలో తీవ్రమైన జాప్యం జరుగుతున్నందున సత్వరమే నిధుల మంజూరుకి ఉత్తర్వులు విడుదల చేయాలని, కేజీబీవీ మరియు మోడల్ స్కూల్ హాస్టల్లో నిర్వహణ కోసం నిధుల మంజూరి ప్రక్రియ ఆలస్యం జరుగుతున్నందున స్థానికంగా ఉండే ఎఫ్ఏఓను నియమించాలని, పార్లమెంటు ఎన్నికలలో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు ఆర్జిత సెలవులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని, రిటైర్మెంట్ అయ్యే ఉపాధ్యాయులు పెన్షన్ ప్రపోజల్స్ పంపడానికి వీలుగా రిటైర్ అయ్యే ఉపాధ్యాయుల జాబితాను వెంటనే విడుదల చేయాలని, జిల్లా విద్యాశాఖకు సంబంధించి అధికారిక సమాచారం అందరికీ అందుబాటులో ఉండే విధంగా వెబ్సైట్ రూపొందించాలని మధ్యాహ్న భోజనం విషయంలో నెలల వారిగా నిధులు మంజూరు చేస్తూ ఉంటే నాణ్యత ప్రమాణాలు మెనూ ప్రకారంగా పాటించవచ్చని కోరారు.

నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు

జిల్లా ఎస్‌పి కిరణ్ ఖరే

ప్రజాపక్షం/గణపురం : పోలీసులు ప్రజలకు మరింత చేరువ అయ్యేలా విధులు నిర్వర్తించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్‌పి కిరణ్ ఖరే ఐపిఎస్ పేర్కొన్నారు. శుక్రవారం ఎస్‌పి కిరణ్ ఖరే గణపురం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న కేసులు, విధుల నిర్వహణ, పరిష్కారం, పోలీస్ స్టేషన్లోని కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు నియంత్రణకు సంబంధించిన చర్యల గురించి ఎస్సై రేఖ అశోక్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ లోని పెండింగ్ కేసులు, రికార్డులు, రికార్డ్ రూమ్, రైటర్ రూమ్, లాకప్ రూం వివిధ విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆ తర్వాత ఎస్‌పి మాట్లాడుతూ విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ,స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు. దొంగతనాల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిఎస్‌పి ఏ.సంపత్ రావు, చిట్యాల సిఐ మల్లేశ్, గణపురం ఎస్ఐ రేఖ అశోక్, సీసీ ఫసియుద్దిన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ సమాజాన్ని ఏకం చేసిన రోజు దీక్షా దివస్

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : కెసిఆర్ 2009 నవంబర్ 29న చేపట్టిన దీక్ష దివస్ యావత్ తెలంగాణ సమాజాన్ని ఏకం చేసిందని దాంతో తెలంగాణ రాష్ట్రం సహకారం అయిందని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన దీక్షా దివస్ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మాజీ సత్యవతి రాథోడ్, భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డిలు పాల్గొన్నారు. ముందుగా భూపాలపల్లి బస్టాండ్ సెంటర్లోని తెలంగాణ తల్లి విగ్రహంకీ పూలమాల వేసి అక్కడి నుండి పాదయాత్రగా బయలేలి,అంబేద్కర్ సెంటర్ లోని అమర వీరుల స్థూపం వద్ద నివాళులర్పించి, డా॥ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి, అక్కడి నుండి ప్రో.జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి జోహార్లు తెలిపారు. అనంతరం బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన నాటి ఉద్యమం ఫోటో గ్యాలెరి, కెసిఆర్ పై చేసిన డాక్యుమెంటరీ వీడియో తిలకించారు... అనంతరం గండ్ర మాట్లాడుతూ, కెసిఆర్ నేటి రోజున చేపట్టిన దీక్షా దివస్ కార్యక్రమం యావత్ తెలంగాణ ప్రజలను ఏకం చేసి, తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని ఉవ్వేత్తున్న ఎగిసి పడేలా చేసిన రోజు అని ఆయన కొని యాడారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్దు, వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కటకం జనార్దన్, టిఆర్ఎస్ నాయకులు కళ్లెపు రఘుపతిరావు, మండల విద్యాసాగర్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్ నూనె రాజు, బద్ది సమ్మయ్య బానోత్ రజిత జుమ్మలాల్, పెద్ద ఎత్తున ప్రజలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, ఉద్యమకారులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా కార్తీక మహా దీపోత్సవం

ప్రజాపక్షం/కాళేశ్వరం : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం ఆలయంలో కార్తీకమాసం ముగింపు సందర్భంగా శుక్రవారం దేవస్థానం ఆధ్వర్యంలో కార్తీక మహా దీపోత్సవం కార్యక్రమాన్ని మహిళా భక్తులు కన్నుల పండువగా నిర్వహించారు. సామూహిక మహా దీపోత్సవం కార్యక్రమంలో సుమారు 500 మంది మహిళలు పాల్గొని మట్టి ప్రమిదలతో కార్తీక దీపాలు వెలిగించి అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు కార్తీక దీపాల కాంతిలో కార్తీక శోభ సంతరించుకుంది.ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ మారుతి, పర్యవేక్షకులు బుర్రి శ్రీనివాస్, సిబ్బంది దూది శ్రీనివాస్, ఆలయ అర్చక బృందం, స్థానిక మహిళలతో పాటు పలు ప్రాంతాల మహిళా భక్తులు, వివిధ ప్రాంతాల కు చెందిన మహిళా సేవా సభ్యులు పాల్గొన్నారు.

పొగ మంచులో ప్రయాణం ప్రమాదకరం : ఎస్‌పి

ప్రజాపక్షం / సంగారెడ్డి ప్రతినిధి : పొగ మంచులో ప్రయాణం ప్రమాదకరం ,యాక్సిడెంట్లు జరిగే అవకాశం కలదని, పరిమిత వేగంతో ప్రాణాలకు రక్షణ ఉంటుందని జిల్లా ఎస్‌పి చెన్నూరి రూపేష్ ప్రజలకు సూచించారు. శీతాకాలంలో ఉష్ణోగ్రతలు కనిష్ట స్థాయికి చేరి పొగ మంచు దట్టంగా కమ్మేస్తుంటుందని రహదారులపై ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించని పరిస్థితులు ఏర్పడతాయని ఈ సమయంలోనే ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. వాహనాల నుంచి వెలువడే పొగ కారణంగా మంచు మరింత దట్టంగా కమ్ముకొని ఉదయం 8 గంటలైన రోడ్డు సరిగ్గా కనిపించకపోవడం వలన ఈ సమయాల్లో ప్రయాణం ప్రమాదకరంగా మారే అవకాశం ఉంటుందన్నారు. వాహనానికి లైట్లు వేసుకున్న ,కొంత దూరంలో ఉన్న వాహనాలు కూడా దగ్గరకు వచ్చే వరకు కనిపించవని ,వేగంగా ప్రయాణం చేస్తే యాక్సిడెంట్లు జరగడానికి అవకాశం ఉంటుందన్నారు. అందుకే చలికాలంలో డ్రైవింగ్ చేసినప్పుడు వాహనాల హెడ్ లైట్లు ,ఇండికేటర్లు, వేసుకోవడం శ్రేయస్కరమన్నారు. రోడ్లపై రైతులు దాన్యం కుప్పలు ఆరబోయడం ప్రమాదాలకు దారి తీస్తుందన్నారు. ధాన్యం కుప్పల కారణంగా ప్రమాదాలు జరిగితే సంబందిత రైతులపై కేసులు నమోదు చేస్తామని సూచించారు. రోడ్డు ప్రమాదాల కారణంగా ప్రాణాలు పోతుంటే ఆ నష్టం పూడ్చలేనిదని రైతులు గుర్తుంచుకోవాలన్నారు. రైతులు ఆలోచించి ధాన్యం కుప్పలను రహదారులపై పోయకుండా దాన్యం ఆరబెట్టేందుకు కల్లాలను ,ఇతర ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని జిల్లా ఎస్‌పి రైతులకు సూచించారు.

పభుత్వ నిబంధనల మేరకు హాస్పిటల్ నడపాలి

జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైవేట్ ఆసుపత్రులు నడపాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రైవేటు ఆసుపత్రులను జిల్లా వైద్యాదికారి మధుసూదన్ తనిఖీలు చేశారు. ఆసుపత్రులలోనీ క్యాజువాలిటి,ల్యాబ్, ఎక్సేర్ రూమ్, మెడికల్ స్టార్స్, అల్ట్రా సౌండ్ మెషిన్ గదులను తనిఖీలు చేశారు. ప్రైవేట్ ఆసుపతుల యాజమాన్యాలు నిబద్ధతతో వైద్య సేవలు అందించాలని రోగులకు ఇష్టారీతిన పరీక్షలు నిర్వహించకుండా అవసరాన్ని బట్టి పరీక్షలు నిర్వహించాలని రోగులకు పరీక్షలకి సంబంధించిన ధరల పట్టిక,ల్యాబ్ టెస్టుల ధరల పట్టికలను,తెలుగు ఇంగ్లీషు భాషలలో ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ రవి రాథోడ్, పిఓఎంసిహెచ్ డాక్టర్ శ్రీదేవి, డాటా ఆపరేటర్ మహేష్ పాల్గొన్నారు.

గుడాంబ పట్టివేత

ప్రజాపక్షం/టేకుమట్ల : టేకుమట్ల మండలం లోని గర్మిళ్లపల్లి గ్రామంలో పిట్రోలింగ్ నిర్వహిస్తున్న క్రమంలో చిట్యాల మండలం అందుకుతండ గ్రామానికి చెందిన ఆజ్మీర సమ్మయ్య (34) అక్ర మంగా గుడంబా రవాణా చేస్తుండగా టేకుమట్ల మండలం గర్మిళ్ల పల్లి గ్రామం వద్ద పట్టుకున్నట్లు ఎస్సై గోగికారి ప్రసాద్ తెలిపారు. అజ్మీర సమ్మయ్య దగ్గర 20లీటర్ల గుడంబా,గ్లామర్ బైక్ ను సీజ్ చే సి సమ్మయ్యపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఎస్సై మా ట్లాడుతూ గుడంబా,మత్తు పదార్థాలకు బానిసలై తమ భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని చట్టవ్యతిరేక పనులు పాల్పడితే కఠిన చర్య లు తీసుకుంటామని హెచ్చరించారు. ఏఎస్సై దాట్ల కుమారస్వా మి, సిబ్బంది లవకుమార్ పాల్గోన్నారు.

వ్యవసాయాన్ని పండగ చేయాలన్నదే సిఎం లక్ష్యం

డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే
తూంకుంట నర్సారెడ్డి

ప్రజాపక్షం/గజ్వేల్ : వ్యవసాయాన్ని పండగ చేయాలన్నదే సిఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని, ఇచ్చిన హామీ మేరకు రైతులకు రూ.2 లక్షల పంట రుణమాఫీ చేసిన ఘనత ఆయన దక్కించుకున్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం గజ్వేల్ లో మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు వెంకట్ నర్సింహా రెడ్డిలతో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. అర్హులైన రైతులందరికీ పంట రుణమాఫీ చేయాలన్నది కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం కాగా, వివిధ కారణాలతో నిలిచిపోయిన రైతుల ఖాతాలలో సైతం ఒకటి రెండు రోజులలో జమ కానున్నట్లు పేర్కొన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పూర్తవుతున్న సందర్భంగా రైతు సంబరాలను శనివారం మహబూబ్ నగర్ లో నిర్వహించి అన్నదాతల కోసం చేపడుతున్న వివిధ పథకాలపై అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. రైతు సంక్షేమం తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, వ్యవసాయ రంగ అభివృద్ధికి సాహసోపేత, ప్రతిష్టాత్మక నిర్ణయాలు తీసుకుంటున్న ఘనత కాంగ్రెస్ దక్కించుకుంటున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా మల్లన్న సాగర్, కొండపోచమ్మ నిర్వాసితులను నమ్మించి నట్టేట ముంచిన కెసిఆర్ ప్రస్తుతం ముఖం చాటేస్తుస్తున్నట్లు ఎద్దేవా చేశారు. సర్వం కోల్పోయిన బాధితులను కల్వకుండా కెసిఆర్ వారి ఉసురు పోసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఆయితే ముంపు బాధితుల కష్టాలు తెలిసి సిఎం రేవంత్ రెడ్డి త్వరలోనే వారితో ముఖాముఖి నిర్వహించి సమస్యల పరిష్కారానికి చొరవ చూపనున్నట్లు చెప్పారు. గజ్వేల్ అభివృద్ధికి అవసరమైన మేర నిధులు కేటాయిస్తుండగా, సుమారు రూ 20 కోట్ల నిధులతో వివిధ పనులు చేపట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ యా మండలాల పార్టీ బాధ్యులు శ్రీనివాస్ రెడ్డి, సందీ ప్ రెడ్డి, శ్రీనివాస్, కిష్టా గౌడ్, మాజీ ఎంపీపీ మోహన్, మజీద్ కమిటీ చైర్మన్ సయ్యద్ మతీన్, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతు వేదికలో రైతుల పండుగ

ప్రజాపక్షం/రేగోడ్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదేశాల మేరకు రేగోడ్ మండలలో నిటి.లింగంపల్లి లో రైతు వేదికలో మహబూబ్నగర్ జిల్లా నుండి మధ్యా హ్నం రెండు గంటలకు రైతులను ఉద్దేశించి ప్రత్యక్ష ప్రసారం జరుగుతుందని అన్నారు రైతులు ప్రజాప్రతినిధులు పాల్గొనాలని వ్యవసాయ శాఖ అధికారి జావిద్ తెలిపారు

కొండపోచమ్మ హుండీ ఆదాయం రూ. 8,33,393లు

ప్రజాపక్షం/జగదేవ్‌పూర్: సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండల పరిధిలోని తిగుల్‌నర్సాపూర్‌లో వెలసిన శ్రీ కొండపోచమ్మ హుండీని లెక్కించారు. శుక్రవారం దేవాదాయ శాఖ అధ్వర్యంలో 138 రోజుల హుండీని లెక్కించగా రూ.8లక్షల 33 వేల 393ల అదాయం వచ్చింది. అలాగే కానుకల రూపంగా భక్తులు సమర్పించిన వెండి, బంగారం ను, హుండీ అదాయాన్ని అమ్మవారి బ్యాంకు ఖాతలో జమ చేయనున్నట్లు ఆలయ ఈఒ రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అలయ పాలక వర్గ సభ్యులతో పాటు అర్చకులు, అలయ సిబ్బంది పాల్గొన్నారు.

దీక్షా దివస్‌తో దిగివచ్చిన కేంద్రం

-సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

ప్రజాపక్షం / సంగారెడ్డి ప్రతినిధి : మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ చారిత్రాత్మిక దీక్షా దివస్ చేయడంతోనే కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చి ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించిందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. శుక్రవారం సంగారెడ్డి పట్టణంలోని కంది గ్రామంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన దీక్షా దివస్ కార్యక్రమంలో పాల్గొని ప్రసగించారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఎన్నో పోరాటాలు చేసి చరిత్రలో నిలిచి పోయారన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఎన్నో పోరాటాలతో వచ్చిందని, ఆ పోరాటాలను స్పూర్తిగా తీసుకొని తెలంగాణ అభివృద్ధికి ఎంతో దోహదపడిందన్నారు. ఈ సమావేశంలో సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ దేవి ప్రసాద్, జహిరాబాద్ ఎమ్మెల్యే మాణిక్యరావు, మాజీ ఎమ్మెల్యేలు క్రాంతి కిరణ్ ,భూపాల్ రెడ్డి, డిసిఎంఎస్ చైర్మేన్ శివకుమార్‌తో పాటు పలువురు నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

తేది: 29-11-2024

సమష్టి కృషితోనే పటాన్ చెరువు పభుత్వాసుపత్రికి జాతీయ ఆవార్డు

శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

ప్రజాపక్షం /పటాన్‌చెరువు : ఆసియాలోని అతిపెద్ద పారిశ్రామిక వాడగా చెందిన పటాన్‌చెరువు నియోజకవర్గం కేంద్రంలోని టంగుటూరి అంజయ్య ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి ఉత్తమ సేవల విభాగంలో జాతీయ స్థాయిలో ఏడవ స్థాయి ఆవార్డు రావడం సమిష్టి కృషి మూలంగానే సాధ్యమైందని పటాన్‌చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య శాఖ సెంట్రల్ క్వాలిటీ సూపర్వైజర్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ క్యాలిటీ ఆష్యూరెన్స్ స్టాండర్స్ సమీక్షలో మొదటి ప్రయత్నంలోనే జాతీయ స్థాయిలో 7వ స్థానం సాదించిన సందర్భంగా శుక్రవారం ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆవార్డు రావడానికి కృషి చేసిన వైద్యులు సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 సంవత్సరాల క్రితం అప్పటి ముఖ్యమంత్రి దివంగత వైఎస్‌రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలోఏరియా ఆసుపత్రికి జోవోని మంజూరు చేయడం జరిగిందని గుర్తు చేశారు. 2012లో ఆసుపత్రి ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు నాణ్యమైన సేవలు అందిస్తూ ప్రజలందరికి మనల్ని పొందుతుందని తెలిపారు. మొదటి ప్రయత్నంలోనే జాతీయ స్థాయిలో ఏడవ స్థానం దక్కడం నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి గర్వకారణమన్నారు. భవిష్యతులో ను మరిన్ని ఆవార్డులు సాధించాలని అభిలాషించారు. ఆసుపత్రి అభివృద్ధికి సంపూర్ణ సహకారం ఆందిస్తున్నామని తెలిపారు. 350 కోట్ల రూపాయలఅంచనా వ్యయంతో పటాన్చెరు లో చేపడుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అతి త్వరలో ప్రారంభించేందుకు సలహాలు చేస్తున్నామని తెలిపారు. కార్పోరేట్ స్థాయిలో వైద్య సేవ అందిస్తున్న పటాన్చెరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. త్వరలోనే డయాలిసిస్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేయనున్నట్లు తెలిపారు.

మున్సిపల్ ఫుట్‌పాత్ కూల్చివేతలకు నిరసనగా ధర్నా

ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి : సిద్దిపేట మున్సిపల్ అధికారులు ఏలాంటి ముందస్తు నోటిసులు లేకుండ సిటిజన్స్ క్లబ్ దుకాణ సముదాయం పుట్‌పాత్‌లు కూ ల్చివేతలు చేపట్టడంతో దుకాణ సముదాయ వ్యాపారు లు, సిటిజన్స్ క్లబ్ సభ్యులు గాంధీ చౌక్ వద్ద రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేసిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. సిటిజన్స్ క్లబ్ సభ్యులు, వ్యాపారు లు మున్సిపల్ కమిషనర్, అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గంటకు పైగా ధర్నా చేపట్టడంతో గాంధీ, లాల్‌కమాన్, శివాజీ చౌక్ రూట్లో ట్రాఫిక్ స్థం బించిపోయింది. సిద్దిపేట వన్‌టౌన్‌ఎస్ఐ కొమురయ్య సిబ్బందితో వచ్చి నచ్చచెప్పి ఆందోళన విరమింప చేశా రు. ఈసంఘటనలు వివరాలు ఇలా ఉన్నాయి. ము న్సిపల్ అధికారులు గత రెండురోజులుగా సిటిజన్స్ క్లబ్ దుకాణ సముదాయం ముందు పుట్‌పాత్ కూల్చీవేతలు చేపట్టారు . ఏలాంటి సమాచారం లేకుండ దు కాణ పుట్‌పాత్‌లు కూల్చివేతలు చెపట్టడంతో వ్యాపా రాం దెబ్బతిందని వాపోయారు. కొంత మంది మున్సిపల్ కౌన్సిలర్లకు సిటిజన్స్‌క్లబ్ సభ్యత్వం ఇవ్వనందుకే కక్ష పూరితంగా వ్యవహరించి క్లబ్ దుకాణ సముదాయ ఉందు కూల్చివేతలు చేపట్టినట్లు క్లబ్ సభ్యులు ఆరోపించారు. తమను ఇబ్బందుల పాలు చేసేందుకే గతంలో క్లబ్ ప్రాంగణంలో బార్ ఏర్పాటు చేసేందుకు ఎన్‌ఓసి ఇచ్చి క్లబ్ సభ్యత్వం పై చర్చ జరుగలేదని తెలపటంతో వారు ఎన్‌ఓసి సైతం క్యాన్సల్ చేసినట్లు తెలిపారు. కౌన్సిలర్ల వత్తిడి మేరకు మున్సిపల్ అధికారులు ఫుట్‌పాత్ కూల్చివేతలు చేపట్టినట్లు తెలిపారు. మున్సిపల్ అధికారుల వైఖరిని నిరసిస్తూ గాంధీ చౌరస్తాలోని సిటిజన్స్ క్లబ్ ముందు బైటాయించి ఆందోళన చేపట్టారు. వన్‌టౌన్ ఎస్ఐ కొమురయ్య వచ్చి సభ్యులను ఆందోళన విరమింప చేయాలని కోరగా మున్సిపల్ కమిషనర్, అధికారులు వస్తేనే ఆందోళన విరమిస్తామని స్పష్టం చేశారు. పోలీసు అధికారి నచ్చచెప్పి మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్తామని నచ్చచెప్పి విరమింప చేశారు. ఈకార్యక్రమంలో క్లబ్ సభ్యులు బండారుపల్లి శ్రీనివాస్, గుండేటి శ్రీనివాస్. కాముని నగేశ్, ఏల్లారెడ్డి, మండల నారాయణ, రవీందర్‌గౌడ్, రమేశ్‌రెడ్డి, సిరిసిల్లా లక్ష్మ ణ్, దూడం వాసు, బైరి కిషన్, వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

పొన్నాల ప్లై ఓవర్ సర్వీసు రోడ్డు పునరుద్ధరించాలి

ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి : సిద్దిపేట పొన్నాల ప్లైఓవర్ సర్వీస్ రోడ్డు పునరుద్దరించాలని కోరుతూ టిపిసిసి మైనార్టీ డిపార్టుమెంట్ చైర్మన్ వహిద్‌ఖాన్ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి పత్రం అందచేశారు. పొన్నాల నుండి కరీంనగర్ వెళ్లే రహదారుల సర్వీసు రోడ్డు ఇబ్బందిగా ఉండటంతో రోడ్డు పునరుద్దరణపై ఏన్ని సార్లు చెప్పిన పట్టించుకోవటం లేదన్నారు. సర్వీసు రోడ్డు 150 గజలా స్థలం హైవే రోడ్డుకు కలిపితే ప్రజలందరకి సౌకర్యం ఉంటుందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సర్వీసు రోడ్డును హైవే రోడ్డుకు కలిపే విధంగా తమరు అధికారులను ఆదేశాలు ఇవ్వలని మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కాంగ్రెస్ నేత వహిద్‌ఖాన్ కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించి రోడ్డు పునరుద్దరణకు చర్యలు తీసుకుంటానని హామీనిచ్చారు.

దేవాలయాల భూములు ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు

ప్రజాపక్షం/జగదేవ్‌పూర్: జిల్లాలో దేవాయాల భూములను ఆక్రమిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవని దేవాదాయ శాఖ అసిస్టేంట్ కమిషనర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం జగదేవ్‌పూర్ మండల పరిధిలోని శ్రీ కొండపోచమ్మ ఆలయాన్ని సందర్శించిన సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. ఆక్రమణకు గురైన కొన్ని ఆలయాల భూములు ట్రీబ్యునల్ కోర్టుల్లో విచారణ కొనసాగుతున్నట్లు తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో దేవాదాయ శాఖ పరిధలో 2 లక్షల నుండి 25 లక్షల వరకు ఆదాయం గల 36 దేవాలయాలు ఉన్నట్లు స్పష్టం చేశారు. మెదక్ జిల్లాలో 7, సంగారెడ్డిలో 13, సిద్దిపేట జిల్లాలో 16 ఆలయాలున్నట్లు తెలిపారు. అలాగే ఉమ్మడి మెదక్ జిల్లాలో ఎండోమెంటు పరిధిలోని లేని 349 ఆలయాల దూప దీప నైవేద్యం కోసం అర్చకులకు రూ. 4వేలు, దూప దీప నైవేద్యం కోసం మరో 4 వేలు దేవదాయ శాఖ ద్వారా నిధులు అందజేస్తున్నట్లు ఆయన చెప్పారు.

గంజాయి మత్తు పదార్థాలపై నిఘా..

ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ : గంజాయి మత్తు పదార్థాలు ఎవరైనా సరఫరా చేస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెడ్ కానిస్టేబుల్ అశోక్ హెచ్చరించారు.శుక్రవారం త్రీ టౌన్ పోలీస్టేషన్ పరిధిలోని టిహెచ్ఆర్ నగర్,పొన్నాల తదితర ప్రాంతాల్లో మత్తు పదార్థాల నివారణ పై నార్కటెక్స్ డాగ్స్‌తో అనుమానస్పద ప్రాంతాల్లో తనిఖీలను నిర్వహించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ గంజాయి మత్తు పదార్థాలు ఎవరైనా కలిగి ఉంటే విక్రయించిన తక్షనమే డయల్ 100కు లేదా త్రీ టౌన్ పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

ఫ్రోటోకాల్ పాటించని అధికారిపై చర్యలు తీసుకోండి

ప్రజాపక్షం/ హుస్నాబాద్ : హుస్నాబాద్ పట్టణంలో జరుగుతున్న పలు అబివృద్ధి పనుల్లో, ప్రభుత్వకార్యక్రమాల్లో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఫ్రోటోకాల్ పాటించకుండ హుస్నాబాద్ మున్సిపల్ కమీషనర్ తన ఇష్టనుసారంగా వ్యవహరిస్తున్నారని ఇతనిపై చట్టపరమైన చర్యలు తీసుకొవాలని బిజెపి ఎస్సీమోర్చ రాష్ట్రఅధికారప్రతినిధి బత్తుల శంకర్‌బాబు శుక్రవారం జిల్లా కలెక్టర్ , అర్డివోకు ఫిర్యాదు చేసారు.ఈ సందర్భంగా అయన మాట్లడుతూ మున్సిపల్ భవనం ప్రారంబోత్సం సందర్భంగా ప్రభుత్వ కార్యక్రమాల్లో ఫ్రోటోకాల్ ప్రకారం శిలఫలకాల్లో కేంద్ర మంత్రి అయినప్పటికిని మంత్రిని పిలవమని మొండి వైకరివ్యక్తం చేస్తు శిలఫలకంపై క్రింది వరుసలో పేరు పెట్టి విశిష్ట అతిథి పేరులో ముఖ్యమంత్రి రేవంతురెడ్డి పేరు పెట్టి బండి సంజయ్‌ని క్రింది వరుసలో చిన్నగా చూపిస్తు అవమానిస్తున్నారని అరోపించారు. మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేసిన ఫ్లేక్సిల్లో కూడ మాజీ ఎమ్మెల్యేల పేరును ఫోటోను పెద్దగా చూపిస్తు బండి సంజయ్‌ని క్రింది వరుసలో పెట్టి అవమానిస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గోన్నారు.